RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 88, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 02 - జూలై - 2025 , వెల రూ.5/-




పాశమైలారంలో పేలిన రియాక్టర్..

## 36కి చేరిన మృతులు

వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం

సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

పరిశ్రమల భద్రతపై త్వరలో కమిటీ

పాశమైలారం: సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 36కి చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం



# రాజకీయ ముసుగులో దోపిడీని సహించను

- ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక
- కొవ్వూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ
- గత ప్రభుత్వంలో పింఛన్ల పేరుతో దోపిడీ జరిగిందని ఆరోపణ
- రాష్ట్రంలో పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో నిరుద్యోగ భృతి
- 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం
- పేదరిక నిర్మూలనకు 'పీ4' అనే కొత్త విధానం తీసుకొచ్చామని ప్రకటన




అమరావతి: ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తుండటంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో జరిగిన మోసాలకు, అక్రమాలకు చరమగీతం పాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలోని మలకపల్లిలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. సానమాండ్ర పోశిబాబు అనే లబ్ధిదారుడికి చర్మకార పింఛను, గెడ్డం కృష్ణదుర్గకు వితంతు పింఛను అందజేసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ ముందుంది

గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు సక్రమంగా అందేవి కావని, కానీ తమ ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తాను గతంలో రూ.200 ఉన్న




ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు

- ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు
- ప్రజా సమస్యలపై గళాన్ని బలంగా వినిపించాలని ఆకాంక్షించిన నేతలు

రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు




"యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది

లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం

పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## సింగయ్య మృతి కేసు.. జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట




- రెండు వారాల పాటు తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే
- కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన జగన్
- సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్
- జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

## బీఎంసీ ఎన్నికల వేళ..

ఒంటరి పోరుకు కాంగ్రెస్‌పై పెరుగుతున్న ఒత్తిడి

- మహా వికాస్ అఘాడీతో పొత్తు వద్దంటూ అధిష్ఠానానికి తేల్చి చెప్పిన నేతలు
- మైనారిటీ ఓట్లు ఉద్ధవ్ సేనకు వెళ్తాయని ఆందోళన
- గత అసెంబ్లీ, బీఎంసీ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్‌లో పెరిగిన కలవరం




ఢిల్లీ: బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అధికార కూటమి మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో విభేదాలు బయటపడ్డాయి. బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని, మిత్రపక్షాలైన శివసేన (ఉద్ధవ్ వర్గం), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం)తో పొత్తు వద్దని మహారాష్ట్ర కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు.

# పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి..

- ఫ్యాక్టరీని గతంలో ఎప్పుడు తనిఖీ చేశారని అధికారులకు ప్రశ్న
- ప్రమాదానికి కారణంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- సీఎంతో పాటు మంత్రులు వివేక్, శ్రీధర్ బాబు, రాజనర్సింహ, పొంగులేటి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారని అధికారులు ధృవీకరించారు. ఇంకా శిథిలాల కింద మరో 27 మంది ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిలో 11 మందికి విషమంగా ఉందని సమాచారం. సీఎం రేవంత్ ఘటన జరిగినప్పటి నుంచి అక్కడ జరుగుతున్న సహాయ చర్యల గురించి ఆరా తీస్తూనే ఉంటున్నారు. ఇప్పుడు ఘటనా స్థలాన్ని పరిశీలించగా.. మరికొద్దిసేపట్లో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించనున్నారు. అలాగే వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకోనున్నారు. కాగా ప్రమాద స్థలాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఉన్నారు. సీఎం అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రమాద ఘటనపై విచారణను మరింత వేగవంతం చేయాలని, ప్రత్యేక కమిటీని నియమించి తక్షణ నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై క్లారిటీ అవసరమని, ఊహాజనిత సమాధానాలు వద్దని అధికారులను గట్టిగా హెచ్చరించారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో బాయిలర్ల పనితీరు ఎలా ఉందో.. అవసరమైన తనిఖీలు జరిగాయా అనే అంశాలపై ప్రశ్నలు వేశారు.

2లో







## పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి

- పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- రెండు పార్టీలు అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపణ



## పాశమైలారం ఘోర ప్రమాదం... సుమోటోగా స్వీకరించిన హ్యూమన్ రైట్స్ కమిషన్

2 సిగాచి ప్రమాదంపై హెచ్‌ఆర్‌సీ సుమోటో జులై 30లోగా నివేదికకు ఆదేశం

# నేను సౌమ్యుడిని కాదు

తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు ఏం చెప్పారంటే?

- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఏకగ్రీవ ఎన్నిక
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని ప్రకటన
- తాను సౌమ్యుడిని కాదని, ప్రజా పోరాటాల్లో 14 సార్లు జైలుకు వెళ్లానని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోందని తీవ్ర విమర్శ




హైదరాబాద్: తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో

## వల్లభనేని వంశీకి భారీ ఊరట...

వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్




అమరావతి: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఒకేరోజు ఊరట, ఉత్కంఠ ఎదురయ్యాయి. తనపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైందని భావిస్తున్న తరుణంలోనే, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత




గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నారా లోకేశ్

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్



మొదటి పేజి తరువాయి

కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్స్‌న? ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమాకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

# వల్లభనేని వంశీకి భారీ ఊరట...



మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టనుండటంతో వంశీ భవితవ్యం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో నమోదైన నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి ఈరోజు నూజివీడు కోర్టు వంశీకి బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని, వారానికి రెండుసార్లు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని న్యాయస్థానం షరతులు విధించింది. ఈ కేసుతో కలిపి తనపై నమోదైన మొత్తం 10 కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించినట్లయింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదల కావడం ఖాయమని ఆయన వర్గీయులు భావించారు. అయితే, వంశీకి లభించిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై రేపు విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఒకవైపు కింది కోర్టుల్లో అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించినప్పటికీ, మరోవైపు సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ విచారణకు రానుండటంతో ఆయన విడుదల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రేపటి విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలపైనే వంశీ విడుదల ఆధారపడి ఉంది. గత ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆరోపణలతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా మరికొన్ని కేసులు నమోదయ్యాయి. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, కోలుకున్న తర్వాత తిరిగి జైలుకే తరలించారు. అప్పటి నుంచి ఆయన బెయిల్ కోసం ప్రయత్నిస్తూ రాగా, తాజాగా అన్ని కేసుల్లోనూ ఊరట లభించింది. అయితే, సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ రూపంలో మరో న్యాయపోరాటం ఆయన ముందు నిలిచింది.

# పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది



అమరావతి: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మెజీషియన్, హిప్నాటిస్టు, రచయిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఆయన తెలుగు ప్రజలకు సుపరిచితులు. ఆయన మరణ వార్తతో వ్యక్తిత్వ వికాస రంగంలో విషాదం నెలకొంది. పట్టాభిరామ్ మరణం పట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. "ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా రచయితగానూ విశేష కీర్తి గడించారు. తెలుగుతో పాటు ఇంగ్లీష్, కన్నడ, తమిళ భాషల్లోనూ ఆయన అనేక పుస్తకాలు రచించారు. ఒత్తిడిని జయించడం, ఆత్మవిశ్వాసం, మానవ సంబంధాలు వంటి అంశాలపై భారతదేశంలోనే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, సింగపూర్ వంటి పలు దేశాల్లో వేలాది వర్క్‌షాపులు నిర్వహించి లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. హిప్నాటిస్‌పై ఆయన చేసిన కృషికి గాను ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆయన, సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), రాష్ట్ర పోలీసు అకాడమీ, షార్ (శ్రీహరికోట), డీఆర్‌డీఎల్, భారత్ డైనమిక్స్, ఎన్ఐఆర్‌డీ సహా అనేక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆయన గౌరవ సలహాదారుగా సేవలు అందించారు. ఆయన మృతి వ్యక్తిత్వ వికాస రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్: కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఆయన సమర్థులు అని పేర్కొంటూ పాత కొత్త అని తేడా లేకుండా బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమీ చేయడం లేదని కొందరు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిజాన్ని విమర్శకులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం తామేనని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పాశమైలారం ఘోర ప్రమాదం... సుమోటోగా స్వీకరించిన హ్యూమన్ రైట్స్ కమిషన్

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ దుర్ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సీ) సుమోటోగా కేసు నమోదు చేయగా, మరోవైపు జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు (ఎన్‌హెచ్ఆర్‌సీ) సైతం ఫిర్యాదులు అందాయి. బాధితులకు న్యాయం చేయాలని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రమాద ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, దీనిని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, జులై 30వ తేదీలోగా నివేదిక సమర్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఈ ఘటనపై రామారావు అనే వ్యక్తి జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. సిగాచి పరిశ్రమ డైరెక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కమిషన్‌ను కోరారు. దీంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తెలంగాణలోని అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే ఘటనపై న్యాయవాది కుమారస్వామి సైతం రాష్ట్ర హెచ్ఆర్‌సీకి మరో ఫిర్యాదు చేశారు. పరిశ్రమలో పాత యంత్రాలను వినియోగించడం, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడమే ప్రమాదానికి ప్రధాన కారణాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిగాచి కెమికల్ పరిశ్రమ యాజమాన్యంపైనా, సంబంధిత అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఫ్యాక్టరీలకు ముందుజాగ్రత్త చర్యలపై ఆదేశాలు ఇవ్వాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ వరుస ఫిర్యాదులు, హెచ్ఆర్‌సీ స్పందనతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నేను సౌమ్యుడిని కాదు : తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు ఏం చెప్పారంటే?

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి" అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.




నేను సౌమ్యుడిని కాదు.. పోరాటయోధుడిని

కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు. "నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను" అని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు సూచించారు.

పార్టీలో అందరూ సమానమే

ప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు. తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. "మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి" అని ఆయన కోరారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజి తరువాయి

ప్రమాద సమయంలో పరిశ్రమలో బాయిలర్ల పనితీరు ఎలా ఉందో.. అవసరమైన తనిఖీలు జరిగాయా అనే అంశాలపై ప్రశ్నలు వేశారు. అంతే కాకుండా ఇలాంటి విషాద సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పకడ్బందీగా పాటించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరణించిన కార్మికులకు ఇన్సూరెన్స్ ఉందా అనే విషయంపై విచారణ జరిపించాలని అధికారులకు సూచించారు.

## కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు. దాన్ని పక్కనపెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతలు చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ. లక్షల కోట్లతో నిర్మించారు. అంత ఖర్చు చేసి 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్ మాట్లాడారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారు?ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయి? మిగులు జలాలతోనే బనకచర్ల నిర్మిస్తున్నామని ఏపీ చెప్తోంది.

జగన్ దిగిపోగానే సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు

కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించేందుకు జగన్ ప్రయత్నించారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదు. జగన్ దిగిపోయి.. చంద్రబాబు సీఎం కాగానే జలాల సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు?ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న భారాసను బతికించాలని భాజపా నేతలు చూస్తున్నారు.

బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం తిప్పి పంపడం తాత్కాలికమే. ఈ ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు. పునఃపరిశీలన తర్వాతైనా ఈ ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. 11 ఏళ్లుగా తెలంగాణను కేంద్రంలోని భాజపా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న భాజపాపై పోరాటం ఉద్ధృతం చేయాలి"అని సీఎం రేవంత్ అన్నారు.

# బీఎంసీ ఎన్నికల వేళ.. ఒంటరి పోరుకు కాంగ్రెస్‌పై పెరుగుతున్న ఒత్తిడి

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్ర కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు. ఈ మేరకు తమ అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానం ముందు ఉంచారు. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్ అధిష్ఠానం మహారాష్ట్ర నేతలతో ఓ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేశ్ చెన్నితాల, రాజ్యసభ సభ్యుడు ముకుల్ వాస్నిక్, మాజీ పీసీసీ అధ్యక్షుడు నానా పటోలే వంటి ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు బీఎంసీ ఎన్నికల వ్యూహంపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంవీఏ కూటమిగా బరిలోకి దిగితే ముంబై నగరంలో కాంగ్రెస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అధిష్ఠానానికి వివరించారు. కూటమి పొత్తుల వల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతోందని నేతలు విశ్లేషించారు. ముఖ్యంగా, కాంగ్రెస్‌కు అండగా ఉండే మైనారిటీ ఓట్లు క్రమంగా ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన వైపు మళ్లుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో, హిందుత్వ భావజాలం ఉన్న ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతివ్వడం లేదని, దీంతో పార్టీ రెండు వైపులా నష్టపోతోందని వారు పేర్కొన్నారు. అత్యంత సంపన్నమైన బీఎంసీలో పట్టు కోల్పోతే భవిష్యత్తులో పార్టీ కోలుకోవడం కష్టమని వారు అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ఫలితాలు కూడా కాంగ్రెస్ నేతల ఆందోళనకు బలం చేకూరుస్తున్నాయి. 2017 బీఎంసీ ఎన్నికల్లో మొత్తం 227 స్థానాలకు గాను కాంగ్రెస్ కేవలం 31 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అంతకుముందు 2012లో 56, 2007లో 75 స్థానాలు దక్కించుకున్న పార్టీ, క్రమంగా తన బలాన్ని కోల్పోతూ వస్తోంది. అంతేకాకుండా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవీఏ కూటమి ఘోరంగా విఫలమైంది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఎంవీఏ కేవలం 46 సీట్లకే పరిమితం కాగా, అందులో కాంగ్రెస్ గెలిచింది కేవలం 16 స్థానాలే. అయితే, కాంగ్రెస్ అధిష్ఠానం ఈ క్లిష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం రాకపోవచ్చని తెలుస్తోంది. ఎందుకంటే, శివసేన (ఉద్ధవ్ వర్గం) కూడా బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఒంటరి పోరుకు సిద్ధమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బీఎంసీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో గానీ, వచ్చే ఏడాది ఆరంభంలో గానీ జరగనున్నాయి.

# సింగయ్య మృతి కేసు.. జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. మరోవైపు, ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

అసలేం జరిగిందంటే?

ఇటీవల పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటించినప్పుడు ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. మొదట కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టిందని వార్తలు వచ్చినా, కొద్ది రోజుల తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే ఆయన పడినట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా పోలీసులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని జగన్ హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది.

# రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

గుంటూరు: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి.

**పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ:** మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.

# ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు

అమరావతి: ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనకు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నూతన బాధ్యతల్లో రాణించాలని కోరుకుంటున్నాను. కూటమిలోని మూడు పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడదాం' అని ఆయన పేర్కొన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం యొక్క ప్రాధాన్యతను ఆయన తన సందేశంలో స్పష్టం చేశారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌తో పాటు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇరువురు నేతలు గతంలో శాసనమండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై తమ గళాన్ని బలంగా వినిపించారని లోకేశ్ గుర్తుచేశారు. వారి అనుభవంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇరువురు నేతలకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారని, ఎమ్మెల్సీగా యువత, నిరుద్యోగుల సమస్యలను సభలో ప్రస్తావించారని అన్నారు. జాతీయవాద దృక్పథం కలిగిన మాధవ్, రాష్ట్రంలో కూటమి స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తారని తాను ఆశిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. అదేవిధంగా, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావుకు కూడా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఆయన క్రియాశీల పాత్ర పోషించారని, ఎమ్మెల్సీగా ప్రజా గళాన్ని వినిపించారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజకీయ ముసుగులో దోపిడీని సహించను

తాను గతంలో రూ.200 ఉన్న పింఛనును రూ.2,000 చేశానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రూ.4,000కు పెంచామని గుర్తుచేశారు. "డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాం. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ, కేరళ వంటి పెద్ద రాష్ట్రాలు కూడా ఈ విషయంలో మన దరిదాపుల్లో లేవు" అని ఆయన వివరించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని చంద్రబాబు ఆరోపించారు. "రాజకీయ ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారిని ఉపేక్షించను. గత ప్రభుత్వంలో వైకల్యం లేనివారికి కూడా పింఛన్లు ఇచ్చి ప్రజాధనాన్ని దోచేశారు. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించాలి. గంజాయి, డ్రగ్స్ అమ్మితే తాట తీస్తాం," అని హెచ్చరించారు. వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ, గుండెపోటు అని చెప్పి తననే నమ్మించారని, ఆనాడే నిందితులను అరెస్టు చేసి ఉంటే రాష్ట్రానికి ఈ దుస్థితి పట్టేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. నెల రోజుల్లో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, వీలైనంత త్వరగా నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, ఈ ఏడాది డిసెంబర్‌కల్లా డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామన్నారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా 'పీ4' (ప్రభుత్వం-ప్రైవేటు-ప్రజలు-పరోపకారం) విధానానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసిన మూలపర్తి నవ్యశ్రీ అనే విద్యార్థిని తన గోడును వెళ్లబోసుకుంది. దీనికి తక్షణమే స్పందించిన ఠాకూర్ లేబొరేటరీస్ ప్రతినిధి, ఆ అమ్మాయి చదువుతో పాటు ఉద్యోగ బాధ్యతలను తమ సంస్థ తీసుకుంటుందని ప్రకటించారు. దీనిపై సీఎం హర్షం వ్యక్తం చేస్తూ, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# పాశమైలారంలో పేలిన రియాక్టర్.. 36కి చేరిన మృతులు

పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సోమవారం పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 16 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

## గుంటూరు జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులుగా పదవి విరమణ చేసిన అబ్దుల్ రఫీక్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం) : జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులుగా పదవి విరమణ చేసిన అబ్దుల్ రఫీక్ ని సోమవారం సాయంత్రం బ్రాడీపేట లోని జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పి ఆర్ ఓ జె శ్యామ్ కుమార్, ఎఇఐఈలు కిషోర్,మస్తాన్, పీఆర్వో వై వెంకటేశ్వర్లు,ఏవీఎస్ కృష్ణయ్య,సీనియర్ సహాయకులు డి సురేష్,టైపిస్టులు సిహెచ్ శివరామకృష్ణ ,ఎస్ బుజ్జి, కార్యాలయ ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో విజయం సాధించాలి

**జీడిమెట్ల సిఐ మల్లేశం**

**శ్రీ చైతన్య స్కూల్ లో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యం**



రాథోడ్ , హైదరాబాద్ , చింతల్ , నేటి శుభోదయ జులై 01 :: శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల చింతల్ బ్రాంచ్ లో జరిగిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని జీడిమెట్ల సీఐ మల్లేశం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ మల్లేశం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు అన్ని ఇతర కార్యకలాపాల్లో పాల్గొని విజయం సాధించాలని అన్నారు. విద్యార్థులను సెలవులకు వెళ్ళినప్పుడు ఊళ్ళల్లో ఒక చెట్టు నాటి వాటి రక్షణ వాళ్ళ అమ్మమ్మ తాతయ్యలకు అప్ప చెప్పమని చెప్పారు ప్రతిరోజు మాట్లాడి దాని యోగ క్షేమాలు తెలుసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్వేతా రెడ్డి మాట్లాడుతూ మనిషి మనుగడకు పచ్చని చెట్లు జీవనాధారం ప్రతి ఒక్కరు ఒక్కొక్క చెట్టు నాటాలని అదే ముందు తరానికి వారధిగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేశం ,ప్రధానోపాధ్యాయులు శ్వేతా రెడ్డి మరియు డీన్ సైదులు పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు ఈ కార్యక్రమంలో ఏ జి ఎం శివరామకృష్ణ , ఆర్ ఐ పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకట శివ,ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, డీన్ సైదులు ,సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలి , ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరు ఎమ్మెల్య్ మరియు మేయర్ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినారు

ఈ రోజు (1-7-2025) మంగళవారం ఉదయం..



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం 5వ లైన్ నందు 93 లక్షలతో సిసి రోడ్డు, సిసి డ్రైన్లు మరియు 24వ డివిజన్ లోని పీకల వాగుపై 28 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి, మొత్తం 1.21 కోట్ల రూపాయల అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యురాలు గల్లా మాధవి తో కలిసి శంకుస్థాపన చేసి, తదుపరి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వేమూరు లో సిసి రోడ్స్ ప్రారంభించడం మరియు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేసిన ఎమ్మెల్యే నక్కఆనందబాబు



(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): 1-7-2025 ఈరోజు వేమూరు నియోజకవర్గంలో చుండూరు మండలంలో మాజీ మంత్రివర్యులు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆధ్వర్యంలో చుండూరు మండలం మున్నంగి వారి పాలెం గ్రామంలో సిసి రోడ్స్ ప్రారంభించడం మరియు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులుగా వెళ్లిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగా సాంబిరెడ్డి పాల్గొన్నారు

## ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు

జడ్పీ సీఈఓ కే.నరేందర్



పెద్దపల్లి, జూలై -01 (నేటి శుభోదయ) : జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు ( బయోమెట్రిక్ అటెండెన్స్ ) విధానం అమలు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ కే. నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమయపాలన, విధుల్లో పారదర్శకతకు ఫేసియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్ ,గ్రామీణ ఉపాధి కల్పన సంచాలకులు జి. సృజన జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములకు పంపించామని అన్నారు. విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయాల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశము ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుంటూరు హ్యూమన్ పవర్ వినియోగించుకోవడం ఇలాగేనా ఎమ్మెల్యే నసీర్?

**సచివాలయ లో ఇంటర్నెట్ కనెక్షన్ కూడా ఇవ్వలేరా ?**

**సిబ్బందిని సమన్వయ పరుచుకోవడం తెలియడం లేదా ?**

**ఎవరికి ఎక్కడ ఎలాంటి విధులు కేటాయించాలో ప్లానింగ్ లేదా ?**

**గుంటూరు నగరంలో సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుందాం**

**మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం ): "గుంటూరు నగరంలో సచివాలయ సిబ్బందిని సమన్వయపరచుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. కనీసం ఏ సిబ్బంది ఎక్కడెక్కడ పని చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ఎవరిని ఎలాంటి విధులకు ఎలా వినియోగించుకోవాలో తెలియడం లేదు. కనీసం సచివాలయాల్లో ఇంటర్నెట్ కనెక్షన్ కూడా లేని దుస్థితి. గ్రీవెన్స్ చేయాలంటే ఇంటర్నెట్ లేదని చెబుతున్నారు. ఈ విషయం కార్పొరేషన్ అధికారులకు తెలుసా ? లేదా ?" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నిలదీశారు. సోమవారం గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై ఎమ్మెల్యే నసీర్ అనేక ప్రశ్నలు సంధించారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులతో కలిసి పని చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్లాలన్నారు. ప్రభుత్వపరంగా అమలు చేసే ఎలాంటి కార్యక్రమమైనా తమకు ముందుగా సమాచారం అందించాలని చెప్పారు. గుంటూరు నగరంలో మొక్కల పెంపకం విషయంపై నసీర్ మాట్లాడారు. ఎక్కడెక్కడ ఎన్ని మొక్కలు పంపిణీ చేస్తున్నారు ? ఇప్పటివరకు వాటి సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనే అంశాలపై అధికారులు ప్రశ్నించారు అనంతరం నగరంలో ప్రారంభించిన రోడ్ల నిర్మాణం విషయంలో ఇంజనీరింగ్ అధికారుల అలసత్వంపై నిలదీశారు. వెంటనే కొన్ని రోడ్లయినా పూర్తి చేసి ప్రజలకు అందించాలని సూచించారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తే వేరే మార్గాన్ని ఆలోచించాలని ఈ సందర్భంగా కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. వార్డుల్లో పర్యటిస్తున్నామని, ఈ సందర్భంగా పారిశుధ్య సమస్య ఎక్కువగా కనిపిస్తోందని చెప్పారు. కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపై పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇది నల్లమల అడవి అనుకుంటే మీరు పప్పులో కాలు వేసినట్లే

**కాకులు దూరని కార అడవి, చీమలు దూరని చిట్టడవి లా మారిన నక్కలగండి రిజర్వాయర్ పరిసరాలు**

**రైతులకు పట్టెడన్నం పెట్టిన నక్కలగండి రిజర్వాయర్ ప్రస్తుత దుస్థితి**

**ఆనవాళ్లు కూడా గుర్తించిన విధంగా తయారైన నక్కలగండి రిజర్వాయర్ పరిసరాలు**

**గత పాలకులు కన్నెత్తి కూడా చూడని రిజర్వాయర్ నక్కల గండి**

**కాకర్ల అనుగ్రహించేనా వేమూరి ఆచరించేనా**



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న సామెత గుర్తుకు వస్తుంది నక్కలగండి రిజర్వాయర్ ను చూస్తే. సుమారు రెండువేల ఎకరాలకు భూములకు సాగునీరును అందించే నక్కలగండి



రిజర్వాయర్ పై గత పాలకులు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి వలన నేడు రిజర్వాయర్ దుస్థితి దారుణంగా ఉన్నది. నల్లమల అడవిని తలపిస్తూ చిల్ల చెట్లతో డ్యాం పరిసరాలు మొత్తం నిండిపోయి చిట్టడివిని తలపిస్తున్నాయి. నక్కలగండి కట్టపై కనీసం నడవడానికి కూడా లేని విధంగా చెట్లు నిండిపోయి ఉన్నాయి.

### 2000 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం గల నక్కలగండి

నెల్లూరు ప్రకాశం జిల్లాలో సుమారు రెండువేల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం గల నక్కలగండి రిజర్వాయర్ పై గత పాలకులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం వలన నక్కల గండిలో నీరు పుష్కలంగా ఉన్న పంటలు పండే మార్గం లేదు.

### వృధాగా పోతున్న నీటిని ఆపే ఆలోచన చేయని అధికారులు

నక్కలగండిలో నీరు పుష్కలంగా ఉన్న తూముల ద్వారా నీరు వృధాగా పోతున్న విషయం అందరికీ విధితమే. కానీ ఆ నీటి వృధాను అరికట్టే అధికారులు లేకపోవడం శోచనీయం. ఎవరు ఎలా పోతే నాకేమీ అనే రీతిలో ప్రవర్తిస్తున్న అధికారులు. తిలాపాపం తలా పిడికెడు అంటే ఇదే

### 13 సంవత్సరాల నుంచి వరి సాగు లేదు

ఎక్కడైనా పంటలు లేవంటే నీరు పుష్కలంగా లేదని దాని అర్థం. కానీ నక్కలగండి రిజర్వాయర్ కింద మాత్రం ప్రాజెక్టులో నీళ్లు



ఉంటాయి కానీ పంటలకు నీళ్లు ఉండవు. అంటే తూముల ద్వారా నీటిని దిగువకు పంపే కాలువలు పూర్తిగా చిల్లచెట్లతో మట్టితో నిండి ఉండడమే దీనికి ప్రధాన కారణం. కాలువలలో పూడిక తీసిన దాఖలాలు లేవు. చెరువుకు మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేవు, కట్టపై చెట్లను తొలగించిన దాఖలాలు లేవు,

### నక్కల గండి అనే అక్షరాలు ఎంతో దూరం నుంచి కనిపించేవి

గతంలో నక్కల గండి కట్టపై నక్కల గండి రిజర్వాయర్ అనే అక్షరాలు చాలా దూరం నుంచి స్పష్టంగా కనిపించేవి. నేడు మాత్రం కట్ట దగ్గరకు పోయినా కూడా కనిపించవు. అంటే ఆ స్థాయిలో చిల్ల చెట్లు విస్తరించాయి.



### ఆశలన్నీ ఎమ్మెల్యే కాకర్ల పైనే

ఉదయగిరి నియోజకవర్గం లో తన మార్కు అభివృద్ధి చూపించాలనే తపనతో ముందుకు సాగుతున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పైనే నక్కల గండి పరివాహక ప్రాంత రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాకర్ల నక్కలగండి రిజర్వాయర్ పై ప్రత్యేక దృష్టి సారిస్తే ఈ ప్రాంతం





మొత్తం సుభిక్షంగా పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉంటుందని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.

### నక్కలగండి రిజర్వాయర్ అభివృద్ధికి కాకర్ల కట్టుబడి ఉన్నారు చైర్మన్ వేమూరి మధుసూదన్ రావు

నక్కలగండి రిజర్వాయర్ అభివృద్ధికి నూటికి నూరు శాతం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కట్టుబడి ఉన్నారని త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలు కాకర్లకు తెలియపరుస్తామని నక్కలగండి రిజర్వాయర్ చైర్మన్ వేమూరి మధుసూదన్ రావు అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు సంబంధిత అధికారులకు కాకర్ల ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాడని అన్నారు. రానున్న రోజులలో నక్కలు గండి రిజర్వాయర్ పరిసరాలను పరిశుభ్రంగా మార్చి, తూర్పు కోడిగుడ్లపాడు నుంచి ఉన్న మట్టి రోడ్డును అభివృద్ధి పరిచి, కట్టపై విద్యుత్ కాంతులు వెదజల్లేలా రూపకల్పన చేస్తే ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజులలో ప్రభుత్వ అధికారులు, పాలకులు ఈ రిజర్వాయర్ పై ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 01, (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచ లో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## కనిపించే దైవం వైద్యుడు -ప్రపంచ డాక్టర్స్ డే



ఏన్కూర్ **(నేటి శుభోదయ):** కనిపించే దైవం వైద్యుడైనని వారు ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత డాక్టర్లకే దక్కుతుందని పలువురు గ్రామీణ వైద్యులు కొనియాడారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారులను ప్రపంచ డాక్టర్స్ డే దినోత్సవం సందర్భంగా మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున డాక్టర్ బి రాములు, డాక్టర్ మౌనిక శాలువ తొ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామీణ వైద్యులు మాట్లాడుతూ... డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రజలు దైవంతో సమానంగా చూస్తారని అందుకు గుర్తింపుగా ప్రపంచ డాక్టర్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మావైద్యులందరూ ప్రపంచమంతా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని వైద్యులుగా కోరుకుంటున్నామని అన్నారు. ప్రపంచ డాక్టర్స్ డే దినోత్సవం సందర్భంగా వైద్య సేవలు గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొట్లంపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జి మధు, కార్యవర్గ సభ్యులు మోహన్, హరి, హుస్సేన్ ,రవి ,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేసే ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు సందీప్, సురేష్




మంథని, జూలై -01 (నేటి శుభోదయ) : మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... మంథని పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు,ఆటోలు , టాటా మ్యాజిక్ లాంటి వాహనాలు పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేయడం జరుగుతుందని ఒక్కోక్క ఆటోలో, టాటా మ్యాజిక్ వాహనాల్లో మోతాదుకు మించి అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించుకొని రవాణా చేయడం జరుగుతుందని అన్నారు. వాహనాల నిర్వహణ బాధ్యత యాజమాన్యాలదే అయినప్పటికీని వాహనాల ఫిట్ నెస్ విషయంలో మాత్రం అజాగ్రత్త వహిస్తున్నారని ఫిట్ నెస్ లేని వాహనాలను ఉపయోగించి అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై వెంటనే రవాణా శాఖ, విజిలెన్స్ సంబంధిత అధికారుల తో పాటు పోలీస్ శాఖ వారు కూడా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి విషయంపై మంథని సీఐ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మంథని/భూపాలపల్లి జూలై -01 (నేటి శుభోదయ): ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యన భ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలుకల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి



ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, ఇట్టి పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజీడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని

### ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి.

**ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. -ఎస్ఐ రామకృష్ణ.**

**మాదక ద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలని. - ఎస్ఐ స్వప్న.**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి, జులై 01, (నేటి శుభోదయ ),: మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ,షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మరియు శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల కు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది.



ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ ఎస్ఐలు రామకృష్ణ ,స్వప్నలు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువతను, ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని వారు సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని కోరారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సంవత్సరం ఇవ్వాలని కోరారు. డ్రైవర్స్ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల.మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల.శ్రీను , రామ్మూర్తి, రాంబాబు ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## సినీ నటి శ్రీమతి వాసుకి (పాకీజా)కి డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం..



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): నటి దీనస్థితికి చలించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి...పవన్ కళ్యాణ్ తరపున రూ.2 లక్షలు సాయం అందించిన శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ.. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సినీ నటి శ్రీమతి వాసుకి (పాకీజా)కి ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆప్త హస్తం అందించారు. ఆమె దీన స్థితి తెలిసి చలించిన పవన్ కళ్యాణ్ రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళగిరి మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్ పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాకీజాకు అందజేశారు. పవన్ కళ్యాణ్ చేసిన సాయానికి పాకీజా కృతజ్ఞతలు తెలిపారు. చిన్నవాడైనా ఎదురుగా ఉంటే కాళ్లు మొక్కుతానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఆర్థిక పరిస్థితి గురించి నిన్ననే పవన్ కళ్యాణ్ కార్యాలయానికి తెలియజేశాననీ, వెంటనే స్పందించి తగిన విధంగా ఆర్థిక సాయం అందించారని ఆమె తెలిపారు...

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): జూలై 1వ తేదీన రాష్ట్రమంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ వేగంగా జరిగింది. కేవలం ఒక్కరోజే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు సమాచారం తెలుస్తుంది. ఆ క్రమంలో పామూరు పట్టణంలోని వివిధ వార్డుల పరిధిలో



లబ్ధిదారులకు పెన్షన్ అంద జేసిన పామూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు. ఈ సందర్భంగా మెంటా మాట్లాడుతూ 3000 గా ఉన్న పెన్షన్ గా కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఒకే దపా వెయ్యి రూపాయలు పెంచి మొత్తం నాలుగు వేలుగా లబ్ధిదారులు అందజేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం అంతటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. రానున్న రోజుల్లో మరికొన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలు అందుకోబోతున్నారని మెంటా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## జూలై 13 లోపు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి



పెద్దపల్లి, జూలై -01, (నేటి శుభోధయ) : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు జూలై 13 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 13 లోపు ఆన్ లైన్ 'http://nationalawardstoteachers.education.gov.in అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (2) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): జూలై 1వ తేదీన రాష్ట్రమంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ వేగంగా జరిగింది. కేవలం ఒక్కరోజే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు సమాచారం తెలుస్తుంది. ఆ క్రమంలో పామూరు మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలో లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్.. ఈ సందర్భంగా యారవ మాట్లాడుతూ 3000 గా ఉన్న పెన్షన్ గా కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఒకే దపా వెయ్యి రూపాయలు పెంచి మొత్తం నాలుగు వేలుగా లబ్ధిదారులు అందజేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం అంతటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. రానున్న రోజుల్లో మరికొన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలు అందుకోబోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): జూలై 1వ తేదీన రాష్ట్రమంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ వేగంగా జరిగింది. కేవలం ఒక్కరోజే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు సమాచారం తెలుస్తుంది. ఆ క్రమంలో పామూరు మండలంలోని వివిధ పంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు పెన్షన్ ఆకుపాటి వెంకటేష్ , నీరు కట్టు నాయబ్ రసూల్, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామ్మూర్తి, జనసేన నాయకులు రహీముల్లా, సునీల్ కుమార్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3000 గా ఉన్న పెన్షన్ గా కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఒకే దపా వెయ్యి రూపాయలు పెంచి మొత్తం నాలుగు వేలుగా లబ్ధిదారులు అందజేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం అంతటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. రానున్న రోజుల్లో మరికొన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలు అందుకోబోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## స్మార్ట్ కిడ్జ్ లో చిన్నారులు వైద్యులైన వేళ




ఖమ్మం, **(నేటి శుభోదయ):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వైద్యుల వేషధారణలో పలు రకాల వైద్య సేవలు అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లు నిర్వహించే వివిధ రకాల వైద్య పరీక్షల నమూనాలను చిన్నారులు ప్రదర్శించారు. థర్మా మీటర్ తో జ్వరం పరీక్షించడం, ముక్కు, చెవులను, నాడీని పరీక్షించి వైద్య సలహాలు ఇవ్వడం , ఆపరేషన్ థియేటర్లో వైద్యులు నిర్వహించే నమూనా పరీక్షలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను రక్షిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తాము ఇబ్బందులు పడుతూనే వేలాదిమంది రోగులను రక్షించి ప్రాణదాతలయ్యారని తెలిపారు. మనదేశ ప్రాచీన చరిత్రలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు ధన్వంతరి మొదలుకొని ప్రస్తుతం అత్యాధునిక వైద్యుల వరకు మన దేశ వైద్య కీర్తిని చాటి చెప్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న షేక్ రజ్జబ్ భాష



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /కోవిలంపాడు): జూలై 1వ తేదీన రాష్ట్రమంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ వేగంగా జరిగింది. కేవలం ఒక్కరోజే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు సమాచారం తెలుస్తుంది. ఆ క్రమంలో సి ఎస్ పురం మండలంలోని వివిధ పంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు పెన్షన్ కూటమి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఆ క్రమంలో కోవిలంపాడు గ్రామంలోని పలువురు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాష పెన్షన్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3000 గా ఉన్న పెన్షన్ గా కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే ఒకే దపా వెయ్యి రూపాయలు పెంచి మొత్తం నాలుగు వేలుగా లబ్ధిదారులు అందజేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం అంతటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. రానున్న రోజుల్లో మరికొన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలు అందుకోబోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## గుంటూరు జిల్లా,మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్..

### ఎయిమ్స్ లో ర్యాగింగ్ భూతం....




(నేటి శుభోదయ బ్యూరో వంశి గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం ): 15 మంది విద్యార్థుల సస్పెండ్.. ఘటనపై మరో రెండు రోజుల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీ తుది నివేదిక.. ప్రతిష్ఠగాంచిన మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) లో ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది.. ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై హాస్టల్లోని సీనియర్లు.. ర్యాగింగ్ కు పాల్పడగా, వేధింపులు తాళలేక గత నెల 22వ తేదీన చేతిని కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాగా ఈ ఘటనపై హాస్పిటల్లో చికిత్స పొందుతూ జూన్ 23న బాధిత విద్యార్థి యాజమాన్యానికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై యాజమాన్యం స్పందించి హాస్టల్లోని బాధిత విద్యార్థి రూమ్ లో ఉంటూ, ర్యాగింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలపై 15 మంది విద్యార్థులను.. యాజమాన్యం కాలేజీ నుండి సస్పెండ్ చేసి హాస్టల్ నుండి పంపించి వేశారు. కాగా ఎయిమ్స్ మెడికల్ కాలేజీ లోని యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్గా ఉన్న మెడికల్ కాలేజ్ విభాగ డీన్ కుమారుడు కూడా.. ర్యాగింగ్ కు పాల్పడి తోటి విద్యార్థిని వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెండ్ అయిన వారిలో ఉండటం కొసమెరుపు. సదరు ఘటనకు బాధ్యత వహిస్తూ ర్యాగింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థి తండ్రి అయిన డీన్.. యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ పదవి నుండి తప్పుకున్నట్లు సమాచారం. ఎయిమ్స్ మెడికల్ కాలేజ్ హాస్టల్లో జరిగిన ర్యాగింగ్ ఘటనపై ఎయిమ్స్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై చర్యలు తీసుకునే విషయంపై యాంటీ ర్యాగింగ్ కమిటీ పూర్తిగా విచారించి మరో 2 రోజుల్లో తుది నివేదికను ఇవ్వనున్నట్లు సమాచారం..

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన కూటమి నేతలు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గత ప్రభుత్వంలో 3000 గా ఉన్న పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా ఇవ్వడం కూటమి ప్రభుత్వ తొలి విజయం అని చెప్పవచ్చని షేక్ హాజీ గౌస్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, షేక్ గౌస్ బాషా, రహీముల్లా, పత్తు మస్తాన్, ముబీనా మౌలాలి అన్నారు. పామూరు పట్టణంలో స్థానిక సచివాలయ సిబ్బంది సహకారంతో ఒకే రోజు 90% పెన్షన్ లు పంపిణీ చేసినట్లు వారన్నారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): మొక్కలు నాటడం అనేది మన దిన చర్యలలో ఒకటిగా మారాలని ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి వారు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయునులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## వైద్యుల అంకితభావాన్ని ఘనంగా స్మరించిన కేర్ హాస్పిటల్స్

**ప్రతి రోగి కోలుకోవడంలో ఒక డాక్టర్ అంకితభావం దాగి ఉంది**

**- డా. నిఖిల్ మాథుర్**



సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** హైదరాబాద్, జూలై 1, 2025: జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేశంలోని ప్రముఖ వైద్య సేవల సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్, మన జీవితాలను రోజూ మెరుగుపరచేందుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న వైద్యుల సేవలను గుర్తిస్తూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్ మాట్లాడుతూ, "ప్రతి రోగి కోలుకోవడం వెనుక ఒక డాక్టరు ఉన్నాడు. చికిత్స మాత్రమే కాదు... వారి అంకితభావం, ధైర్యం, శ్రమ మనందరికీ ఆదర్శం. డాక్టర్ల బలంతోనే ఆరోగ్య రంగం ముందుకు సాగుతోంది. వారి సేవల వల్లే కేర్ నేడు దేశంలో విశ్వసనీయ ఆసుపత్రుల శ్రేణిలో నిలిచింది," అన్నారు. 1997లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రస్తుతం 6 రాష్ట్రాల్లో 7 నగరాల్లో 17 ఆసుపత్రులతో పనిచేస్తోంది. గుండె, క్యాన్సర్, ఐసీయూ, ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్‌ల వంటి ప్రధాన విభాగాల్లో ప్రత్యేకత కలిగి ఉంది. భారత్‌లో మొట్టమొదటి స్వదేశీ కోరోనరీ స్టెంట్ అభివృద్ధి, స్వాప్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, గర్భాశయ మార్పిడి వంటి పథ బ్రేకింగ్ శస్త్రచికిత్సలు ఈ హాస్పిటల్ క్రెడిట్‌లో ఉన్నాయి. "గత 27 ఏళ్లుగా మా డాక్టర్లు నైపుణ్యం, సహృదయంతో వేలాది మందికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. మెరుగైన చికిత్స అందించేందుకు వారికి అవసరమైన అన్ని వనరులు అందించడమే మా కర్తవ్యం. రోగి భద్రత, నాణ్యమైన వైద్యం మా లక్ష్యం" అని డా. మాథుర్ తెలిపారు. కేర్ హాస్పిటల్స్ డాక్టర్లు ప్రతి రోజు వేలాది రోగులకు మంచి సేవ అందిస్తున్నారు. రోబోటిక్ సర్జరీలు, డిజిటల్ పరికరాలు, శిక్షణ కార్యక్రమాల ద్వారా డాక్టర్లు ఎప్పటికప్పుడు నూతన పరిజ్ఞానం అందుకుని మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మా లక్ష్యం, ప్రతి రోగికి అత్యుత్తమ, న్యాయమైన, దయతో కూడిన వైద్యం అందించటం. డాక్టర్లు ఈ ప్రయాణానికి మార్గదర్శకులు, రోగులు మా కేంద్రబిందువు.




# ఏజెన్సీలో వైద్య సేవలు అభినందనీయం.....

**డాక్టర్ మీడియం బాబురావు....**

**వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది......**

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**

**వైద్య వృత్తిని అత్యంత పవిత్రమైనది....**

**డాక్టర్ ఆది మోహన్ రావు ఐఎంఏ అధ్యక్షులు.**

**బండారు చందర్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**వైద్యులకు ఆత్మీయ సత్కారం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, జూలై 01, (నేటి శుభోదయ): భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజల కు కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యులేనని డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బండారు చందర్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గుప్తా కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం వైద్యులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ




సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ కనీస రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో కూడా ఏజెన్సీ ప్రాంతానికి సుదీర్ఘ దూరాల నుండి వచ్చి మరి వైద్యాన్ని మొదటి తరం వైద్యులు అందించారని గుర్తు చేశారు. బండారు చందర్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో నిర్వహించిన ఐసోలేషన్ సెంటర్ కి ఈ ప్రాంత వైద్యులు నిస్వార్ధంగా ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 250 మందిని రక్షించారని గుర్తు చేశారు.

**వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది.....**

**మచ్చ వెంకటేశ్వర్లు**

అన్ని అన్ని వృత్తులోకెల్లా వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని రోగి వైద్యులను ప్రత్యక్ష దైవంగా చూస్తారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీయమని అదే సందర్భంలో వైద్య వృత్తిని మానవీయ కోణంలో చూడాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ మెరుగైన వైద్యం అందాలని సిపిఐ ఎం ప్రజాప్రతినిధులు అనేక రూపాలలో కృషి చేశారని కుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాబురావు హయాంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా ఈ ప్రాంత వైద్యులను సత్కరించడం గర్వకరం అని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.

**వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది.....**

**డాక్టర్ ఆదిమోహన్రావు ఐఎంఏ అధ్యక్షులు**

వైద్య వృత్తిని లాభపక్షతో కాకుండా పవిత్రమైన వృత్తిగా భావించి స్వీకరించామని వైద్యులుగా ఈ ప్రాంతంలో ఆదివాసి ప్రజలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ ఆది మోహన్ రావు అన్నారు. ఇక్కడ పనిచేసే వైద్యులకు రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు ప్రతి ఒక్కరు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సహకారంతోనే స్వేచ్ఛ వాతావరణం లో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించగలుగుతున్నామని భద్రాచలం వైద్యుల బృందం తరఫున ఈ ప్రాంత రాజకీయ పార్టీల కు స్వచ్ఛంద సంస్థలకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మోహన్ రావు స్పష్టం చేశారు. 24 గంటలు తీరికలేకుండా గడుపుతున్న వైద్యులకు వైద్యుల దినోత్సవ సందర్భంగా గుర్తించి మా సేవలను అభినందిస్తున్న బండారు చందర్రావు ట్రస్ట్ కి ఐఎంఏ తరఫున అభినందనలు తెలుపుతున్నామని మోహన్ రావు అన్నారు. అనంతరం మారుతీ పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కుంజా బొజ్జి నుండి మీడియం బాబురావు వరకు ఈ ప్రాంతంలో వైద్య రంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు సిపిఐఎం తరపున సహకరించాలని కోరారు. అనంతరం వైద్యులకు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమోటోతో సత్కరించారు ఈ కార్యక్రమానికి బండారు చందర్రావు ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన వహించగా జిల్లా ట్రస్టుల కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి రైతు సంఘం నాయకులు ఎలమంచి వంశీకృష్ణ ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి జిఎస్ శంకర్రావు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ డాక్టర్ పి సోమయ్య డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ నారాయణ డాక్టర్ కాపుల రవికుమార్ డాక్టర్ రమేష్ చంద్ర డాక్టర్ స్పందన డాక్టర్ నీరజారెడ్డి డాక్టర్ సబితా రెడ్డి డాక్టర్ గీతా పావని డాక్టర్ పవన్ రెడ్డి డాక్టర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ వాసవి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ సురేష్ కుమార్ డాక్టర్ అజిత్ రెడ్డి డాక్టర్ సత్యం డాక్టర్ సంతోష్ డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

**ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి**

**మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సమీక్ష నిర్వహించిన**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని /పెద్దపల్లి, జూలై-01(నేటిశుభోదయ): ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆదేశాలమేరకు ఫ్లడ్ డ్యూటీ బృందాలకు బోజనాలు పెట్టాం...

**రావలసిన డబ్బులు ఇవ్వాలని వేడుకోలు...**

**ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం...**



వి.ఆర్.పురం,జూలై 1(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరి సీతారామ రాజు జిల్లా,వరరామ చంద్రాపురం, మండలంలో 2022లోశబరి గోదావరి నదుల ఉగ్రరూపం దాల్చడంతో వచ్చిన వరదలకు వి.ఆర్.పురం తాసిల్దార్ ఆదేశాల మేరకు వరదలకు వచ్చిన ఎన్డీ.ఆర్.ఎఫ్, బృందం,ఫ్లడ్యూటీ, సిబ్బందికి, బొర్రా కరుణ ఆధ్వర్యంలో భోజనం,టీలు, టిఫిన్లు,పెట్టడం జరిగిందని,వాటికి సంబంధించిన ఖర్చులు నిమిత్తం 5,16,601/ రూపాయలు ఖర్చు పెట్టామని,అట్టి బిల్లులను పాడేరు కలెక్టర్ వారికి పంపించగా, ఖర్చులనిమిత్తం 2022లో లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగిందని.మిగిలినడబ్బులు ఇంతవరకురాలేదని,రావలసిన డబ్బులు 4,16,601/ రూపాయలు ఉన్నాయని వాటిని త్వరగాఇప్పించాలని, మంగళవారం చింతూరు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ను!కలసి వినతిపత్రం అందజేశామని,కరుణ ఓపత్రిక ప్రకటనలోతెలియజేయడం జరిగిందని,వివరించారు.సుమారు3 సంత్సరాలు కావస్తుందని,కిరాణా షాపుల్లోఅప్పులు చేసి బోజనాలు పెట్టామని చాలా!చాలా! ఇబ్బందిగా,ఉందని వరరామచంద్రాపురం మండలం పర్యటనలో ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర పౌర స్పందన రాష్ట్ర కమిటీ నాయకులు

**అద్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి**




ఇబ్రహీంపట్నం జూలై 1 ( నేటి శుభోదయ): మంచాల మండల పరిధిలోని ఆరుట్ల పబ్లిక్ స్కూల్ సందర్శించడం జరిగింది. నర్సిరెడ్డి ఆరుట్ల పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్ గారు తమ ఉపాధ్యాయ బృందం తో మరియు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులతోకలిసి పాఠశాలలోని తరగతి గదులను,ల్యాబులను,క్రీడమైదాలను, వంట శాలలను, ఆదర్శ పాఠశాల హాస్టల్ వసతులను పరిసరాలను పూర్తిగా కలియ దిరిగి చూపించారు. నూతనముగా అభివృద్ధి చెందుతున్న ఆరుట్ల పబ్లిక్ స్కూల్ లో విద్యార్థుల చదువు కొరకు జరుగుతున్న ఏర్పాట్లు చూసి మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారు సంతృప్తి వ్యక్తం చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్ గారిని, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుప్రియ మేడం గారిని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ గౌడ్ ని ప్రత్యేకముగా అభినందించారు. ఇట్టి సందర్శన కార్యక్రమం లో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధేశ్యాం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ మేడం, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి గారు,ధనమూర్తి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కిషన్ ఉపాధ్యాయులు కంబాలపల్లి శ్రీకాంత్ సి ఆర్ ఎఫ్ గిరీష్ టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు ఎండి అజ్మత్ ఖాన్ జిల్లా కౌన్సిలర్ మోతిలాల్ జహీర్ ఆజాద్ ఉప అధ్యక్షులు యాదయ్య ఉపాధ్యాయులు పాపిరెడ్డి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లాలాజంగయ్య జాన్ పాషా ప్రజా గళం భూపాల్ సుంకం రాజు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**మంకాల శేఖర్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం జూలై 1 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం కేంద్రంలోని అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే పేదలకు పక్కా ఇల్లు మంజూరు అయ్యాయి. ఒక్కో ఇంటికి ఐదు లక్షలు చెల్లించ నున్నట్లు చెప్పారు

## జె.కె.సి.టి!ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు ఏర్పాటు...




వి.ఆర్.పురం జూలై 1(నేటి శుభోదయ ప్రతినిధి): ఎటపాక మండలంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి ఎద్దడితీవ్రంగా ఉండటంతో గ్రామస్తులు యువకులు సమస్యను జె.కె.సి.టి, ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్,దృష్టికి తీసుకువచ్చారు.ట్రస్ట్ ద్వారా తమ గ్రామంలో ఎస్సీ కాలనీకి త్రాగునీటి బోరుఏర్పాటు చేయాలని దరఖాస్తు పత్రాన్ని అందజేశారు.దానికి ఆయన వెంటనే స్పందించి మంగళవారం ఉదయం ఎటపాక ఎస్సీ కాలనీలో బోరు రిగ్గుఏర్పాటు చేసి ప్రారంభించారు.సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టి జమాల్ ఖాన్, మాట్లాడుతూ త్రాగునీటి సమస్య తమదృష్టికివచ్చిననేపథ్యంలో యువకులుఎంతో ఉత్సాహంగా తనవద్దకువచ్చిబోరు ఏర్పాటు చేయాలని కోరారని చెప్పారు. ఒకసామాజిక సమస్యను యువకులేతనదృష్టికితీసుకురావడం వెంటనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు యువకులు చేపట్టి సమాజానికి మేలు చేసే పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా నేటికాలంలో యువత చెడుమార్గంలో వెళ్లకుండా ఉండాలని,దురలవాట్లకు దూరంగా ఉంటూ తమగ్రామానికి మంచి పనులు చేసేవిధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కర్, మాజీ జెడ్పి.టి.సి,గొట్టేటి రవి కుమార్,జి శ్రీనివాస్,బత్తుల మహేష్,దాసరి నరేష్,గంధం నవ్వంత కుమార్, గుమ్మడి నరసింహారావు, కుచలపాటి దుర్గారావు,కుచ్చలపాటి వంశీ,పుట్టి సంపత్, కుచ్చెలపాటి శ్రీను,దేగల శేఖర్,ట్రస్ట్ సభ్యులురసూల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశాలకు సమ్మెను జయప్రదం చేయండి

**జులై 9న స్కూల్లో వంట బందు**



ఇబ్రహీంపట్నం జూలై 1 (నేటి శుభోదయ): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఎంఈఓ హిర్యానాయక్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలమొని స్వప్న మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు 25 సంవత్సరాలుగా ఈ పథకంలో పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు భద్రత బెనిఫిట్ వంటివి ప్రభుత్వము కల్పించడం లేదు కాబట్టి వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 10,000 వేతనం ఇస్తానని చెప్పారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలను నెరవేర్చడం లేదు, మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలులకు అక్షయపాత్రకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంది,కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి మా పథకాన్ని నీరు కరుస్తున్నారు, కాబట్టి మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులంతా ఏకం చేసి పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు, జూలై 9 జరిగే దేశా వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ చింతపట్ల ఎల్లేష్ సిహెచ్ బుగ్గ రాములు అంగన్వాడి నాయకురాలు జి బాలమని భవన నిర్మాణ రంగం నాయకులు వి సంతోష్ కుమార్ మధ్యాహ్న భోజన కార్మికులు సుఖము హేమలత రాధ తదితరులు పాల్గొన్నారు

## కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు...



**జైలు వద్ద చెవిరెడ్డి తీవ్ర భావోద్వేగాలు**

**లిక్కర్ స్కామ్ లో సిట్ కస్టడీకి చెవిరెడ్డి**

**తనను అన్యాయంగా జైలుకు పంపారన్న చెవిరెడ్డి**

**దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్య**

విజయవాడ, జులై 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మరో నిందితుడు వెంకటేశ్ నాయుడులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు ఈ ఉదయం తమ కస్టడీలోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వీరిని విచారించేందుకు ఏసీబీ కోర్టు నిన్న అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, సిట్ అధికారులు ఈ చర్యలు చేపట్టారు. విజయవాడ సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న వీరిద్దరినీ సిట్ అధికారులు ముందుగా వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారిని సిట్ కార్యాలయానికి తీసుకెళ్లి విచారణ ప్రారంభించారు. కోర్టు ఆదేశాల ప్రకారం, ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విచారణ జరపాల్సి ఉంది.

## ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

**టిడిపి నాయకులు**

**సుపరిపాలనలో తొలి అడుగు**

**కార్యక్రమంపై.... క్లస్టర్, బూత్ కమిటీల**

**ఇన్చార్జిలతో సమావేశమైన నేతలు**

**ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన...సుపరిపాలనలో**

**తొలి అడుగు విజయవంతమైంది**



గుడివాడ, జులై 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): నెల రోజులు జరిగే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపిచ్చారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమ నిర్వహణపై గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్ మరియు బూత్ కమిటీల ఇన్చార్జిల విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ, నందివాడ, రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావు, వాసే మురళి ప్రసంగించారు. తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని.. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని యాప్‌లో నమోదు చేయాలని.. మై టీడీపీ యాప్ ద్వారా మీరు చేసిన పనులు నాయకత్వానికి తెలియజేయాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారని, దీనికి ప్రధాన కారణమని గత పాలకుల అహంకారం, వారి పని విధానమని చెప్పారు. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారమేనని, దీనిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో పరిస్థితులు అనుకూలించక పోయిన రాష్ట్రంలో సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతంగా వేసామని నాయకులు పేర్కొన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా తల్లికి వందనం అమలు చేశామనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని,అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామంటూ నియోజకవర్గ క్లస్టర్ , మరియు బూత్ కమిటీల ఇన్చార్జిల మక్తకంఠంతో ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ కట్టుబడి ఉంటుంది : ఎమ్మెల్యే జూలకంటి

### ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**(నేటి శుభోదయ):** పలనాడు జిల్లా కారంపూడి : కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మదరాజు రవికుమార్ మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న రవికుమార్ కుటుంబ సభ్యులకు మంగళవారం కారంపూడి లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని అయన అని అన్నారు. . పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కొల్పోయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం " అవ్వ, తాతలు

### సంక్షేమమే మా ద్వేయం:- ఎమ్మెల్యే జూలకంటి



**(నేటి శుభోదయ):** 1 పల్నాడు జిల్లా కారంపూడి: " ఇది మంచి ప్రభుత్వ" అని అవ్వ, తాతలు సంతోషం వ్యక్తం చేశారు. కారంపూడి పట్టణంలోని వినుకొండ రోడ్డులో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా అవ్వ, తాతల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమమే మా ద్వేయమని ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానంద రెడ్డి అన్నారు. అవ్వ,తాతలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, మండల అధ్యక్షులు, గోళ్ళ సురేష్ యాదవ్, మునుగోటి సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ, బొలినేటి శ్రీనివాస్ రావు, బుసా. రామాంజనేయులు, ఎంపీపీ గాడిపత్తి రమాదేవి పూర్ణయ్య, సర్పంచ్ సరస్వతి. బాలు నాయక్ , పట్టణ అధ్యక్షులు బొమ్మన శేషగిరి, బొలినేడి కోటేశ్వరరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్పిఆర్ కృష్ణ, పంగులూరి లక్ష్మయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కిలారి పవన్, పలిశెట్టి రాఘవ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాలుగోన్నారు.

## పేద మధ్యతరగతి ఇంజనీరింగ్ విద్యార్థుల 3600 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే నెరవేర్చాలి.

(తేదీ 01-7-2025 నేటి శుభోదయం బ్యూరో వంశి గుంటూరు /కృష్ణ /ప్రకాశం ): కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు 2023-24,2024-25 విద్యా సంవత్సరం సంబంధించి పేద మధ్యతరగతి ఇంజనీరింగ్ విద్యార్థుల 3600 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మరియు 2018-19 విద్యా సంవత్సరం ఫిజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 450 కోట్లు వెంటనే విడుదల చేయాలని విద్యార్థి తల్లిదండ్రులం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము .. 2023-24 అకడమిక్ సంవత్సరం మూడు వాయిదాలు (పూర్తి సంవత్సరం) చెల్లించబడలేదు, దీని విలువ సుమారు రూ.3,580 కోట్లు.. 2024-25 అకడమిక్ సంవత్సరం రెండు వాయిదాలు పెండింగ్లో ఉన్నాయి, పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సులు 2018 నుండి సుమారు రూ.450 కోట్లు బకాయిలు ఉన్నాయి నవంబర్ 2024లో, విద్యా మంత్రి గారు నారా లోకేష్ మాట్లాడుతూ, మొత్తం బకాయిలు రూ.6,500 కోట్లు ఉన్నాయని, ఇవి మునుపటి (2019-2024) నుండి వచ్చినవని పేర్కొన్నా విషయం మీ దృష్టికి తెస్తున్నాము ప్రభుత్వాలు ఏవి మారిన రాజకీయలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈడబ్ల్యూఎస్ పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు విద్య ప్రోత్సాహక పథకాలను అమలు చేయాలని అందుకు సంబంధించిన రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరుతున్నాము. 2023-24 విద్య సంవత్సరం నుండి సంబంధించిన ఇంజనీరింగ్ విద్యార్థుల ట్యూషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, మరియు పరీక్ష ఫీజులను కవర్ చేస్తు. ఈ బకాయిలు కళాశాలల ఖాతాలకు నేరుగా జమ చేయక పోవడంతో. పాటు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యా సంవత్సరం పూర్తయి సర్టిఫికెట్లు పొందేలంటే ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు ఒత్తిడి చేయడంతో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులం అప్పుల పాలై చదివించ లేని పరిస్థితిలో ఉన్నాము.మా బిడ్డల చదువు పూర్తయిన సర్టిఫికెట్లు పొందలేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నా విషయం మీ ముందుకు కన్నతల్లిదండ్రులు గా తీసుకువస్తున్నాము ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇచ్చిన హామీ మేరకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల విద్యా భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి తల్లిదండ్రులం విజ్ఞప్తి చేస్తున్నాము ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (రిజిస్టర్ నెంబర్ 6/2022) ఆంధ్రప్రదేశ్ కమిటీ

## టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు పటేల్, జూలై-01 (నేటిశుభోదయ) :పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి) ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్లేస్మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ రోజు టాలీ విత్ జీఎస్టీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సులు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మేలైన మద్దతుగా నిలుస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పోందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన ఇకనైనా ఆపండి

### ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త




(నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం) : ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న పలు నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే మరో భారీ ప్రాజెక్టును 82 వేల కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టడం అర్ధ రహితమని, కేంద్ర అటవీ పర్యావరణ నిపుణుల కమిటీ బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించి ఆ ప్రతిపాదనను వెనక్కి పంపిన తర్వాత నైనా రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు స్వస్థి పలకాలని ప్రముఖ పర్యావరణ వేత్త ఆంధ్రప్రదేశ్ లో 18 నీటిపారుదల ప్రాజెక్టులకు, దేశవ్యాప్తంగా 40 నీటిపారుదల ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు తెప్పించిన ప్రొ.ఎం కె. బయ్యపు రెడ్డి తెలిపారు. ఈనెల 1వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో బనకచర్ల ప్రాజెక్టుపై జరిగిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి ప్రధాన వక్తగా ప్రసంగించారు. ప్రాజెక్టు అవసరమా ? అని ప్రశ్నిస్తూ ఆర్థిక, సాంకేతిక, సామాజిక, పర్యావరణ పరమైన అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా, నీటిపారుదల నిపుణులతో సంప్రదించకుండా హడావిడిగా ప్రతిపాదనలను రూపొందించి కేంద్రానికి పంపడం అవివేకమన్నారు. అప్పుల పాలైన రాష్ట్రంలో మరో 82 వేల కోట్లు ఒక్క భారీ ప్రాజెక్టు పై వెచ్చించడం, 48వేల ఎకరాల భూమిని సేకరించడం, అందులో 17 వేల ఎకరాల అటవీ భూమిని వినియోగించడం, 27 కిలోమీటర్ల మేర సొరంగ మార్గాన్ని త్రవ్వడం, 400 కిలోమీటర్ల పైప్ లైన్ల నిర్మించడం లాంటి పనులు పూర్తి చేయడానికి 50 సంవత్సరాలు పడుతుందని, నేటి 82 వేల కోట్ల అంచనా వ్యయం నాటికి 8 లక్షల కోట్లగా పైగా చేరిన ఆశ్చర్య పడనక్కర్లేదన్నారు. 2004 లో 8 వేల కోట్ల అంచనాతో 150 అడుగుల ఎత్తుతో పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని భావిస్తే నేడు 57 వేల కోట్లకు చేరిందని, పోలవరం పూర్తయ్యే నాటికి 80 వేల కోట్లకు చేరుతుందని వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద గల 180 అడుగుల నుండి 880 అడుగుల ఎత్తులో ఉన్న బనకచర్లకు నీటిని 9 చోట్ల పంపింగ్ చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని అన్నారు. గత 40 సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో పులిచింతల ప్రాజెక్టు మినహా ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన రాగానే తెలంగాణ ప్రభుత్వం గోదావరి నుండి 1000 టీ ఎం సి ల నీటిని కృష్ణా నది నుండి 500 టీఎంసీల నీటిని పొందాలని కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. పోలవరం నుండి రోజుకి రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని తరలించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని, అయితే ఆచరణలో సగటున ఏడాదికి 30 రోజుల కన్నా వరద నీటి లభ్యత ఉండదన్నారు. బొల్లాపల్లి వద్ద 150 టీఎంసీ ల సామర్థ్యంతో రెండు కొండల మధ్య రిజర్వాయర్ నిర్మించాలని భావిస్తున్నారని, ఈ కొండల రాతి పొరల్లో పగుళ్ళు ఉంటే గనుక నిల్వచేసిన 150 టీఎంసీల నీరు లీకయ్యే ప్రమాదం లేక పోలేదన్నారు. రాజకీయ, ఆర్థిక లబ్ధి కోసం ఓవైపు రాజధాని పేరుతో రెండు, మూడు పంటలు పండే లక్ష ఎకరాల భూమిని సమీకరించడం, మరోవైపు కరేడు, ఉలవపాడు ప్రాంతాలలో అత్యున్నతమైన మామిడి పండ్లు పండే 8 వేల ఎకరాల సారవంతమైన భూమిని సోలార్ విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం సేకరించ తలపెట్టడం ప్రమాదకరమన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఏడాది కూటమి పాలనలో 1,60 వేల కోట్లకు పైగా అప్పులు చేయడం, భూ దాహంతో సారవంతమైన భూములను విధ్వంసం చేయడంతో పాటు నేడు 82 వేల కోట్లతో మరో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించ తలపెట్టడం దుర్మార్గమన్నారు. 25 వేల కోట్ల రూపాయలతో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేసే అవకాశం ఉందని వివరించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్లకు తగ్గించడం ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఒక బ్యారేజ్ గా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ఇండో సోల్ కంపెనీకి, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లకు గత ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే, నేటి ప్రభుత్వం కూడా అదే త్రోవలో పయనిస్తుందని, సూర్యరశ్మి అపారంగా ఉండే బీడు, చౌడు భూములు, పంటలకు యోగ్యం కాని భూములు లక్షలాది ఎకరాల అందుబాటులో ఉండగా, సారవంతమైన పంట భూములను వేలాది ఎకరాలు సేకరించి ఇండోసోల్ సంస్థకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కు బనకచర్ల ప్రాజెక్టు గుదిబండగా మారుతుందని కేంద్ర అటవీ పర్యావరణ నిపుణుల కమిటీ సూచన మేరకు బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి. ఏ. ఆర్. సుబ్రహ్మణ్యం, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

### అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు

### రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి/రామగుండం, జూలై-1 (నేటి శుభోదయ) : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీఛీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

#### డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

#### రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఎ) - ( బి), - 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-07-2025 ఉదయం 6:00 నుండి 01-08- 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



దమ్మపేట ప్రతి నిది**(నేటి శుభోదయ):** దమ్మపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరియు పశు వైద్యశాల నందు, విధులు నిర్వహిస్తున్నటువంటి వైద్యులు మణిదీప్, తేజ రాణి లను



డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ మరియు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని కరోన లాంటి క్లిష్ట సమయాల్లో కూడా పగలు రాత్రి అనే తేడా లేకుండా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్లు నిజమైన యోధులని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం ధారా ప్రసాద్ , వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్ ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కక్కిరాల రమేష్ సంగం సభ్యులు పసుమర్తి మురళి, దొడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవం గా జరిగిన ( ఎండిఓ ) నాగేశ్వరరావు పదవీ విరమణ సన్మాన మహోత్సవం



గంపలగూడెం**(నేటి శుభోదయ):** ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పజ్జూరు వెంకట శివ నాగేశ్వరావు పదవి విరమణ కార్యక్రమం గంపలగూడెం లో ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది.క్రమశిక్షణ కు మారు పేరు గా నిబద్దత కు నిదర్శనం గా గత 40 సంవత్సరాలు గా విధి నిర్వహణ బాధ్యతలను అత్యంత నిబద్దత తో అందరి మన్ననలు పొందిన పి.వి.ఎస్ నాగేశ్వరావు ను తోటి ఉద్యోగులు ఘనంగా శాలువా తో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. పలువురు పంచాయతీ రాజ్ విభాగ ఉన్నత స్థాయి అధికారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి. వి. ఎస్ నాగేశ్వరావు విధి నిర్వహణ గురించి కొనియాడారు.ఈ కార్యక్రమం లో తిరువూరు డివిజన్ పంచాయతీ రాజ్ విభాగ ఉన్నత స్థాయి అధికారులు మరియు సచివాలయ ఉద్యోగులు , రాజకీయ నాయకులు నాగేశ్వరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొని ఆయనకు హృదయ పూర్వక వీడ్కోలు పలికారు.

## గాలి వాన బీభత్సం

### ఒక్కసారిగా గాలివాన. విద్యుత్ సరఫరాకు అంతరాయం. నేలకొరిగిన భారీ చెట్లు.



ఏన్కూరు,**(నేటి శుభోదయ):** ఏన్కూర్ మండల వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా గాలి, వాన దుమారం సృష్టించింది. తీవ్రమైన గాలి వేగంతో భారీ చెట్లు నేలకొరిగాయి. ఇంతటి గాలి తీవ్రతను గత పది సంవత్సరాల చరిత్రలో ఎప్పుడు చూడలేదని స్థానికులు తెలిపారు. ఏన్కూరు ప్రధాన సెంటర్లో ఉన్న భారీ వేప చెట్టు ఒకవైపు కొమ్మలు మొత్తం విరిగిపడ్డాయి. దీంతోఅర్ధరాత్రి వేళల్లో కొంతసేపు రాకపోకలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా పలు గ్రామాల్లో గాలి వానకు రేకులు, పూరి ఇల్లు పాకలు ఎగిరి పడ్డట్టు సమాచారం. పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ వర్షానికి పత్తి పంట లాభదాయకంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

#### దంచి కొట్టిన వాన.



సోమవారం అర్ధరాత్రి వేళల్లో గాలివాన తో కూడిన భారీ వర్షం కురిసింది



.దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వెంటనే విద్యుత్ సిబ్బంది అర్ధరాత్రి వేళల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరాకు సహాయ చర్యలు చేపట్టి విద్యుత్తును పునరుద్ధరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణ. రత్నమాల మేడం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, జూలై 01, (నేటి శుభోదయ): చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆనాటి శ్రీ వెంకటేశ్వర బాల నికేతన్ ఎస్ వి బి ఎన్ స్కూల్ 9 ఇంక్లైన్ 1992బి 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



ఈ స్కూల్ 1977 లో బాలకృష్ణ సార్ స్థాపించారు. స్కూల్లో టీచర్ గా రత్నమాల మేడం స్కూలు ఉన్నంతకాలం అక్కడే టీచర్గా కొనసాగినారు అనంతరం రత్నమల మేడం గౌతమ్ పూర్ వెనక కొన్ని సంవత్సరాలు సొంతగా స్కూల్ నిర్వహించి ఎందరో విద్యార్థులను చక్కటి భవిష్యత్తును అందజేసినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి గురువులు పాల్గొన్నారు. 33 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అందరూ ఒకే చోట కలుసుకొని మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు రావడం ఒకరినొకరు పలకరించుకోవడం ఆనాటి జ్ఞాపకాలని అందరు కలిసి పంచుకోవడంతో ఆ రోజంతా ఆనందంగా పాత జ్ఞాపకాలతో గడపడం జరిగింది .గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు అనంతరం గుమగుమల రుచులతో తయారు చేసిన వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ భోజనాలు పూర్వ విద్యార్థులు ఒకరు జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా భోజనాన్ని ఆరగించారు అనంతరం ఫోటోషూట్ నిర్వహించుకొని సెల్ఫీలతో కుటుంబాల సభ్యులతో సంతోషంగా గడిపిన 9 ఇంక్లైన్ ఎస్ వి బి ఎన్ స్కూల్ పూర్వ విద్యార్థులు.

# డాక్టర్స్ డే శుభాకాంక్షలు

## ప్రజలను కాపాడేది డాక్ట రే

## ప్రజలు దేవుడితో సమానంగా చూసేది ఒక డాక్టర్ నే



పల్నాడు(నేటి శుభోదయ): జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి జరిగాయి ప్రజలు దేవుడు తర్వాత కొలిచేది ఒక డాక్టర్ని నే అని ప్రజలు ఒక దేవుడిగా భావిస్తారు జూలై ఒకటో తారీకు డాక్టర్స్ డే సందర్భంగా ప్రపంచంలోనే ఉన్న డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు ప్రజలను ఎప్పటికప్పుడు వారి బాగోగులు చూసుకుంటూ లెక్కచేయకుండా వారి ప్రాణాలు సైతం అడ్డుపెట్టి ఎంత రిస్క్ అయినా పేషంటును చనిపోయే వారిని కూడా బ్రతికించే సత్తా ఒక డాక్టర్ లోనే ఉన్నదని అలాంటి దేవుళ్లకు పాదాభివందనం చేయవచ్చని పలువురు అభినంద నాలు తెలిపారు ఇలాంటి డాక్టర్స్ డే ప్రతి ఒక్కరు జరపాలని జరుపుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా వివరించారు కారంపూడి పట్టణంలోని డాక్టర్ వసంతరావు ఎంబిబిఎస్ డాక్టర్ ఆయన 50 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో ఉండి ఎంతో మంది ప్రాణాలు కాపాడినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల నుంచి ఎంతోమందిని ప్రాణాలు కాపాడగలిగా అని ఈ సందర్భంగా యువతకు పొగాకు సిగరెట్ వ్యసనాలకు బానిసలు కాకుండా ప్రాణాలను ,ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కారంపూడి మండలంలోని పలువురు ఆర్ఎంపి ,పిఎంపీల, ప్రాక్టీషనరీ మధ్య కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలిపారు మధ్యమధ్య







# వైద్యులను సత్కరించుకోవడం మహర్భాగ్యం

## కృష్ణజ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ మత్తి శ్రీకాంత్



గుడివాడ, జులై 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): వైద్యుడు భగవంతుడి స్వరూపమని, వైద్యులు నిస్వార్థ సేవ, అంకితభావంతో సమాజానికి అమూల్యమైన సేవలు అందించినవారిని గుర్తించి సన్మానించుకోవడం పూర్వజన్మ సుకృతమని కృష్ణ జ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ మత్తి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా గుడివాడలోని ప్రముఖ హాస్పిటల్లో మత్తి శ్రీకాంత్ వైద్యులను ఘనంగా సత్కరించారు. ప్రముఖ వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ పాలడుగు వెంకటరావు,గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీమతి పి ఇందిరా దేవి,ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ లింగం నాగేంద్రనాథ్,ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, డాక్టర్ వసుంధర దంపతులను,ఐఎంఏ అధ్యక్షులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ లను వారి హాస్పిటల్స్ కి వెళ్లి పుష్పగుచ్చం అందించే ధుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు.సందర్భంగా మత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ దేవుడు జన్మనిస్తే డాక్టరు పునర్జన్మనిస్తాడు అనే విషయం అక్షర సత్యం.భారతరత్న పురస్కార గ్రహీత డాక్టర్ బీసీరాయ్ స్మారకార్థం 1991 నుంచి ఏటా జూలై ఒకటిన దేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తారు. వైద్యుల దినోత్సవం అనేది కేవలం డాక్టర్ బీసీరాయ్‌ను గుర్తుచేసుకుంటూ నివాళు లు అర్పించడమే కాకుండా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ వైద్యపరమైన నైపుణ్యాలతో ఎంతో మంది జీవితాలను మెరుగుదిద్ది ఎన్నో ప్రాణాలను కాపాడిన వైద్యులందరికీ అంకితం. నేటి డాక్టర్లు డాక్టర్ బీసీరాయ్ వంటి మహనీయులు చేసిన విధంగా రోగులకు వైద్యసేవలు అందించకపోయినా వృత్తేదైవంగా బావించి రోగులకు నిస్వార్థమైన సేవలను అందిస్తే డాక్టర్లను దేవుళ్లుగా చూసే రోజులు మళ్లీ వస్తాయి.ఇతరుల ప్రాణాలను కాపాడగలిగే గొప్ప అవకాశం ఒక్క డాక్టర్లకు మాత్రమే ఉంటుంది. అటువంటి డాక్టర్ల వృత్తిలో రాణించడమనేది గత జన్మ పుణ్య ఫలంలా భావించాలి. అంతేకానీ డాక్టరు వృత్తిని వ్యాపారంగా చూడకూడదన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ జ్యోతి దినపత్రిక ఎడిటర్ ఇన్ చీఫ్ మత్తి శ్రీకాంత్ తోపాటు ఆయన మిత్రుడు పిల్లా శేఖర్, సిర్ర కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేసిన టిడిపి మహిళా నేత ఆవుల రమణమ్మ



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గత ప్రభుత్వంలో 3000 గా ఉన్న పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా ఇవ్వడం కూటమి ప్రభుత్వ తొలి విజయం అని తిరగల దిన్నె టిడిపి మహిళా నాయకురాలు ఆవుల రవణమ్మ అన్నారు. పామూరు మండలంలో స్థానిక సచివాలయ సిబ్బంది సహకారంతో ఒకే రోజు 90% పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లెబోయిన బ్రహ్మయ్య బ్రదర్స్, బొట్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో తిరగల గిన్నెలో టిడిపి అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు.



# వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై...

## అధికారులకు దిశానిర్దేశం... ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్(ఐ.ఏ.ఎస్)...

వి.ఆర్.పురం.(నేటి శుభోదయ): వచ్చే వరదలకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రజల ఇబ్బందుల పై ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు



అధికారి. అపూర్వభరత్,వరరామచంద్రాపురం,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు,నాయకులుస్థానికులతో కలిసి గోదావరి వరదలపైసమీక్ష సమావేశంనిర్వహించారు.వరదలు సమయంలో ప్రతీగ్రామానికి కావలసినవి ఏంకావాలని గ్రామ సర్పంచ్,లను అడిగితెలుసుకున్నారు. ముంపుగ్రామాలలోఎటువంటి ఇబ్బందులు కలగకుండా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచాలని స్థానిక రెవిన్యూ అధికారులనుఆదేశించారు.సమావేశంలోప్రతీఒక్కరాజకీయపక్షాలనాయకుల,గిరిజన పెద్దల,గ్రామపెద్దల అభిప్రాయలను సూచనలు విని తెలుసుకొని వారికీ అవసరమైన వాటిని నోట్ చేసుకున్నారు.ఈ



సమావేశంలోఐ.టి.డి.ఏ,ప్రాజెక్టుఅధికారిఅపూర్వభరత్,మాట్లాడుతూ రానున్న వరదలను సమిష్టిగా భాదితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,మీఅందరి సహాయసహకారాలతో కావాలని అన్నిపక్షాల నాయకులను కోరారు.శ్రీరామగిరిగుట్టపై బాత్ రూమ్ ఏర్పాటు,చుట్టూ ప్రక్కల గ్రామాలలోత్రాగునీరు సమస్యలు రాకుండా చేతిపంపులలో ఎటువంటి ఇబ్బందులులేకుండా తగినచర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బందినిఆదేశించారు. జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ వరదల సమయంలో గుట్టలమీద నెలలుతరబడి ఉండాలంటే ఎవరికైనాచాలాకష్టం గా ఉంటుందని,అక్కడిప్రజలకు శాశ్వత పరిష్కారం తొందరగా చూడాలని ఆయనకోరారు.వరదల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. గోదావరిపరివాహక ఒడ్డు ప్రాంతంలోని ప్రజలకు కిరోసిన్ సప్లయ్ చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం వైద్యశాలలో సిబ్బందితో పాటు మందులు,వైద్యులు,నిరంతరం అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు.పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వం వరద బాధితులకు,వరదల సమయంలో ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ అందించాలని, సూచించారు. ఎం.పి.పి, కారం లక్ష్మి,మాట్లాడుతూ గత ఐదేళ్లగా వరదలు వల్ల ముంపు గ్రామాలలో ప్రజలు ఆర్థికంగా నష్ట పోతున్నరని ఇలానే ఉంటే మునుముందు స్థానికులుఆర్థికంగా పూర్తిగా నష్టపోతారని, ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. ప్రత్యేకంగా



వరదలసమయంలోవిద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని, అన్నారు.వరదలు రాకముందే విద్యుత్ కష్టాలు మొదలైపోయాయని ముందు జాగ్రత్తగా విద్యుత్ సిబ్బంది ముందస్తుచర్యలు చేపట్టాలనిసూచించారు.. సమావేశం అనంతరం ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి,అపూర్వ భరత్, శ్రీరామగిరి,సీతంపేట, ముద్దుల గూడెం,గ్రామాలలో పర్యటించి అక్కడ గ్రామస్తులతో కొద్దిసేపు మాట్లాడారు.ఈకార్యక్రమం లో స్థానికఅధికారులు,అధికార, ప్రతిపక్ష నాయకులు,పంచాయతీ సర్పంచు లు ఎం.పి.టి. సి.లు,గిరిజన నాయకులు,స్థానికఅధికారులు తదితరులుపాల్గొన్నారు.

# దళిత ధ్రువతార డాక్టర్ నాగయ్య

## ఆర్.పి.ఐ. ఉమ్మడి రాష్ట్రాల చీఫ్ కోఆర్డినేటర్, టి పద్మా రావు ఘనంగా డాక్టర్ కె. నాగయ్య 92 వ జయంతి వేడుకలు



చేవేళ్ల నియోజకవర్గం (నేటి శుభోదయ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ నేత, ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటి రాష్ట్ర ఎస్ /ఎస్. టి కమిషన్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గా ఎన్నో సేవలు అందించిన కీ.శే. డాక్టర్ కె. నాగయ్య 92 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లకడీకపూల్ లోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏ కర్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆర్.పి.ఐ. ఉమ్మడి రాష్ట్రాల చీఫ్ కోఆర్డినేటర్, టి పద్మా రావు అధ్యక్షత వహించారు. అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాడారం వినయకుమార్ సమన్వయకర్త గా వ్యవహరించారు. ఈ సమావేశనికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలి మాజీ డైరెక్టర్ శ్రీ ఏ శ్రీనివాసరావు ముఖ్య అతిధి గా విచ్చేసారు. మరో మాజీ డైరెక్టర్, యం.వెంకటేశ్వర్లు ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. డాక్టర్ నాగయ్య జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్య అతిధులు, శ్రీ శ్రీనివాసరావు,శ్రీ వెంకటేశ్వ ర్లు, సభాధ్యక్షులు, టి పద్మారావు, ఏ.ఐ.ఏ.వైస్, రాష్ట్ర అధ్యక్షులు, కడారం. వినయ్ కుమార్, ఇంకా వివిధ బస్తీ సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ మార్గం లో జీవితాంతం పయనించి, దళితుల హక్కుల కోసం



అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ నాగయ్యను ఆదర్శం గా తీసుకుని, కోల్పోయిన హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం నెలకొన్న కుహనా రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థ లను చేదించాలని, అన్యాయాలను ఎదుర్కోవాలని, దళిత యువత సమయత్తం కావాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ విధానలకు, డాక్టర్ కె. నాగయ్య చూపిన మార్గానికి దళితులంతా పునరంకితం కావాలని, అది మాత్రమే డాక్టర్ నాగయ్య కు ఘన నివాళి అన్ని అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ దాసరి ప్రభు, పంజాగుట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ కార్యవర్గ సభ్యుడు జి వెంకట్ స్వామి బి ఎస్ పి నాయకుడు ఎల్లన్నా స్థానిక పంచాయతీ కమిటీ చింతల్ బస్తి అడ్వైజర్ ఏ నారాయణ జి వినయ్ కుమార్ శ్రీ లక్ష్మీనారాయణ కే సురేష్ కుమార్ స్థానిక పంచాయతీ కమిటీ వీరు నగర్ మాజీ ప్రధాన కార్యదర్శి జి మోహన్ గంట మోహన్ మరి అన్న సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ మాజీ అధ్యక్షులు యాదయ్య మోహన్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నార ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి, శ్రీ బాపనపల్లి. ప్రమోద్ కుమార్ వందన సమర్పణ చేశారు..

# జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లావైద్యాధికారిణి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు పటేల్, జూలై-01 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న వైద్య అధికారులకు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ను నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి.అన్ని ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ కార్యకర్తలవద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి. ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలి అని , పాఠశాలల యందు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం నేర్పించాలి. అంగన్వాడీ కార్యకర్తలకు మిల్డ్, మోడరేట్, సేవియర్ డీహైడ్రేషన్ ( నిర్జలీకరణ) గుర్తించుట నేర్పించాలి అని అన్నారు. 6 నెలల లోపు పిల్లలు అయినచో 6 సార్ల కంటే ఎక్కువ, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు 3 సార్ల కంటే ఎక్కువ నీళ్ల విరేచనాలు అయినచో డయేరియా అని అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కల్పించాలని అన్నారు. అసాధారణ వ్యాధి లక్షణాలు ఉన్న కేసులు నమోదు అయినచో లేదా అసాధారణ సంఖ్యలో కేసులు నమోదు అయినచో జిల్లా కార్యాలయంకు తెలియ జేయాలి అని వైద్యాధికారులను ఆదేశించారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారు నీరు, ద్రావణాలు ఎక్కువ తీసుకోవాలి. పప్పాయ పండు ద్రావణం తీసుకోవాలి అని, మెత్తటి ఆహారం తీసుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని , ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి లను పెంచాలి అని అన్నారు. గర్భిణీలకు అన్ని డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు , స్కానింగ్ , ప్రసూతి ఉచితంగా చేస్తారు, డబ్బు ఖర్చు మిగులుతుంది అని ప్రజలకు తెలియ జేయాలి అని అన్నారు.



# బి ఎం సి జయంతి సందర్భంగా పామూరు ప్రభుత్వ వైద్యశాలలో డోలా శేషాద్రి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు) : దివంగత పామూరు మాజీ జడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి 63వ జయంతి సందర్భంగా పామూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పామూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, వైద్య సిబ్బంది, యారవ శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, షేక్ కాజా రహమతుల్లా, జనసేన రహీముల్లా, ఆవుల రవణమ్మ, జగదాభి రవణమ్మ, సరాబుచంద్ర తదితరులు పాల్గొన్నారు



# గుంటూరు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ అందించిన టిఫిన్ బండిని బాలుడు యశ్వంత్ కుటుంబానికి అందజేసిన జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ -




(నేటి శుభోదయం బ్యూరో వంశి గుంటూరు/కృష్ణ /ప్రకాశం): గుంటూరు, జూలై01, 2025:- గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఎదురు తమ కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని జీయంసీ అధికారులు తొలగించారని , టిఫిన్ బండి పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతూ స్థానిక వెంకట్రావుపేట కు చెందిన ఆలవాల యశ్వంత్ అనే బాలుడు సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీకి వినతి పత్రం అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పందించి జీజీహెచ్ ఎదురు టిఫిన్ బండి పెట్టుకోవడానికి స్థలం కేటాయించడం జరిగింది. ఈ విషయం పత్రికలు , టీవీ లలో వచ్చిన వార్తల నేపథ్యంలో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ స్పందించి మంగళవారం సాయంత్రం కలక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా బాలుడి తల్లి అలవాల రాధికకు టిఫిన్ బండి అందజేశారు. తమ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా కొత్త టిఫిన్ బండి అందజేసిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ సేవా కార్యక్రమాలను అభినందించారు . సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. సమాజసేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన ఎవరైనా సరే సమాజం కోసం తమ సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించాలని, ఉన్నత కుటుంబాలకు చెందిన వారు దీన్నో బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# కీర్తిశేషులు బిఎంసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు మాజీ జెడ్పిటిసి కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి 63వ జయంతి వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, బి ఎం సి అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సమకాలిక రాజకీయాలలో అరుదైన వ్యక్తిత్వం కలిగి, తను నమ్మిన సిద్ధాంతాల కొరకు, తను నమ్మిన కార్యకర్తల కొరకు కష్టమైనా నష్టమైన సమానంగా స్వీకరించే గొప్ప గుణం కలిగిన బిఎంసి మన మధ్యన లేకపోవడం నమ్మలేని నిజం అని అన్నారు. భావితరాలకు ఆయన చూపిన ధైర్యం, ఆయన విధానాలు ఆదర్శంగా నిలుస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, డివి మనోహర్, పువ్వాడి వెంకటేశ్వర్లు, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, తడికమల సుబ్బారావు,డోలా శేషాద్రి, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, షేక్ హాజీ గౌస్, నొసం నాగేంద్ర చారి, బండ్ల నారాయణ, ఎన్ సాంబయ్య, తోట రవి, వినోద్, ఓరుగంటి జయమ్మ, పత్తు మస్తాన్, సోమిశెట్టి శ్రీనివాసులు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు



# తలకొండపల్లి లో ఘనంగా డాక్టర్స్ డే



తలకొండపల్లి **(నేటి శుభోదయ):** తలకొండపల్లి లో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో డాక్టర్ కృష్ణ డాక్టర్ రవి,మండల గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో డాక్టర్ డే ను ఘనంగా నిర్వహించి వైద్యులను శాలువాలతో సత్కరించి కేకు కట్ చేశారు.నాయకులు మాట్లాడుతు.. వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినా,అత్యవసర పరిస్థితుల్లో రోగులు లేక వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే హాస్పిటల్‌కు వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు.మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు మారాలన్నారు.మారుమూల కుగ్రామాలు, పల్లెలు, తండాల్లో కొంతమంది అజ్ఞానంతో ఇంకా నాటు వైద్యం తీసుకుంటున్నారని,దీనివల్ల ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుందని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం కేటాయించిన 108 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు డాక్టర్ రవి, డాక్టర్ కృష్ణ డాక్టర్ లయన్ కండె ఓంకారం, సత్యం డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివకృష్ణ మండలంలోని గ్రామీణ వైద్యులు డాక్టర్ శివకుమార్, శివకృష్ణ,కృష్ణ ప్రభాకర్,లక్ష్మయ్య, పాండు మాజీ సర్పంచ్ లలితా జోతయ్య, డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,నూకం వెంకటయ్య,సజ్జు పాషా, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ శీను తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బీఎంసీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సుబ్బారెడ్డి ,వసంత కుమార్



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు) : దివంగత పామూరు మాజీ జడ్పిటిసి 63వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, వసంత కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజకీయ నేతగా బి ఎం సి ని భావి తరాలు గుర్తుంచుకుంటాయని వారన్నారు

# పామూరు పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ఈవో జీవీ అరవిందారెడ్డి



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): దినదిన ప్రవర్ధమానం అవుతున్న పామూరు పట్టణానికి మౌలిక వసతులతో పాటు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తూ ముందుకు సాగుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవిందరెడ్డి. పట్టణంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్యం పై ఆమె ప్రత్యేక దృష్టిసారించారు. ఈ కార్యక్రమంలో గరికపాటి వెంకట్రావు, మెంటా నరసింహారావు, బండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్య మాధవి



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): గుంటూరులోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం వద్ద ఎన్టీఆర్ పెన్షన్లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి గల్లా మాధవి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం 5వ లైన్లో రూ.93 లక్షలతో సిసి రోడ్డు, డ్రైన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 24వ డివిజన్ లోని పీకల వాగుపై రూ.28 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి, మొత్తం రూ.1.21 కోట్ల అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో రైతుల పాలిట రాబందు తాసిల్దార్

**లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన తలకొండపల్లి తాసిల్దార్ నాగార్జున**

**ఎమ్మార్వో ఏసీబీకి చిక్కడంతో రైతులు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బాణసంచా కాల్చి సంబరాలు**



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల కేంద్రంలో గత సంవత్సర కాలం నుండి విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ నాగార్జునను మంగళవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా రైడ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.మండలంలోని అంతారం గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు తన



4గురు అన్నదమ్ములకు చెందిన పొలం విరాసతూ చేయడానికి రూ.10,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకోవడం జరిగింది. కార్యాలయం లోని వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న యాదగిరి అనే అధికారి రైతుల వద్ద నుండి నేరుగా రూ.10 వేలు డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు....కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల రెవెన్యూ అధికారి నాగార్జున ఏసీబీకి చిక్కారు ...ఎమ్మార్వో ఏసీబీ అధికారులకు చిక్కడంతో రైతులు తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.వివరాల్లోకెళ్తే..గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ఎమ్మార్వో కార్యాలయం పైన ,ఎమ్మార్వో పైన వస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన రెవెన్యూ జిల్లా యంత్రాంగం...మంగళవారం అంతారం గ్రామానికి చెందిన రైతు పొలం తన పొలం మార్పు చేయడం కోసం ఒక లక్ష 50 వేలకు డబ్బులకు మాట్లాడుకుని మంగళవారం పదివేల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఎమ్మార్వో... ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించి గత కొద్ది కాలంగా తలకొండపల్లి మండల పేద రైతులను పీడిస్తూ డబ్బులు వసూలు చేసిన తాసిల్దార్ తిమింగలం... బడా బాబులకు ఒక లెక్క...పేదలకు మరో లెక్క...డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందలికి కదిలే వ్యస్థను తయారు చేసి ఎమ్మార్వో కార్యాలయం అంటేనే రైతులు బెంబేలెత్తే పరిస్థితికి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం తీసుకువచ్చిన వైనం...రెవెన్యూ వ్యవస్థనే నాశనం చేసిన బూకాసురుడు ఎమ్మార్వో...మంగళవారం తాసిల్దార్ ఏసీబీకి పట్టు పడడం రైతులు అందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మార్వో ఏసీబీకి పట్టు పడడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు....

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన బత్తుల సత్యనారాయణ



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గత ప్రభుత్వంలో 3000 గా ఉన్న పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా ఇవ్వడం కూటమి ప్రభుత్వ తొలి విజయం అని టిడిపి సీనియర్ నాయకులు బత్తుల సత్యనారాయణ అన్నారు. పామూరు మండలంలో స్థానిక సచివాలయ సిబ్బంది సహకారంతో ఒకే రోజు 90% పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో జరుగుతున్నాయని అన్నారు

# ఏపీజే కలాం ను ఆదర్శంగా తీసుకొని దేశసేవకు సిద్ధపడాలి



**-ఈరవత్రి రాజశేఖర్.**

**టాప్ మెరిట్ విద్యార్థులకు జమాత్ ఏ ఇస్లామీ హింద్ తరపున అవార్డుల ప్రదానం.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై01(నేటి శుభోదయ): "ప్రతి విద్యార్థి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయనలా దేశానికి తన జీవితాన్ని అర్పించడానికి సిద్ధంగా ఉండాలి," అని చార్టర్డ్ అకౌంటెంట్ ఈరవర్తి రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా విద్యార్థులకు టాపర్‌మెరిట్ అవార్డులు అందజేయడంతో పాటు ఉచిత పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. విద్యకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని, సెల్‌ఫోన్‌లకు బానిసలుగా



మారకూడదని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఫోన్లలో ఏమి చూస్తున్నారో గమనించి,వారి చదువుల పై దృష్టి పెట్టేలా చూడాలని అన్నారు. జమాత్ జిల్లా అధ్యక్షుడు మన్జూర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ,ఖుర్ఆన్‌లో అవతరించిన మొదటి అయత్ 'ఇక్రా' (చదవు) అని పేర్కొంటూ,ఇస్లాం దృష్టిలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు.సమాజ అభ్యున్నతికి జమాతే ఇస్లామీ హింద్ విద్యను ప్రధానంగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జమాత్ రాష్ట్ర సభ్యుడు ఎం.ఎన్. బైగ్ జహీద్,అస్లాం బిన్ మొహ్సిన్, అబ్దుల్ జబ్బార్,వాజేద్, ఖాలెద్,అబ్దుల్లా,రఫీ తదితరులు పాల్గొన్నారు. అవార్డులు,పుస్తకాలు, బ్యాగులు అందుకున్న విద్యార్థులు,తల్లిదండ్రులు జమాతే ఇస్లామీ హింద్ ఆర్మూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పీర్ల చావిడి ముజావవర్ల తో మాట్లాడుతున్న సిఐ ఎం భీమా నాయక్




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని, హిందూ ముస్లిం భక్తులు అనాదిగా మతసామరస్యానికి చిహ్నంగా నిర్వహించుకునే మొహరం పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సిఐ ఎం భీమా నాయక్ సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో పీర్లచావిడిల ముజా వాళ్లతో పీస్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పీర్ల ఉత్సవం సందర్భంగా ఎలాంటి ఘర్షన లకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఉత్స వంలో సమయపాలన పాటించి ఇతర మతాల మనోభావాలను గౌరవించేలా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. పీర్ల ఉత్సవం సందర్భంగా శాంతిభద్రను కాపాడేందుకు తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై టి కిషోర్ బాబు పామూరు గోపాలపురం పడమట కట్టి కింద పల్లి పీర్లచావిడి ల ముజావర్లు పాల్గొన్నారు

# విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

**రేషన్ షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీపై ఆరా**

**భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన**

**ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ - పశు వైద్యశాల సందర్శన**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై 01(నేటి శుభోదయ) ఇందల్వాయి నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు.తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు,ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు.స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు.ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు.వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు.జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా,కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు.అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని,ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు.ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా,జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు.అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి,అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# నర్సరీల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): వన మహోత్సవంలో కీలకమైన నర్సరీల నిర్వహణలో మరింతగా మెరుగుపరుచు కోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఇందల్వాయి మండలం గౌరారంలో కొనసాగుతున్న నర్సరీని తనిఖీ చేశారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇళ్ల వద్ద నాటే మొక్కలను, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఉద్దేశించిన మొక్కలను వేరువేరుగా విభజిస్తూ పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సీజన్ వన మహోత్సవం కోసం ఇప్పటి నుండి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి తన వెంట ఉన్న ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 32 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ తెలుపగా, 29 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 7 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, మూడు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ**



**జిల్లా కలెక్టర్ తో భేటీ**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న తోడ్పాటును అర్హులైన మైనార్టీ మహిళలు వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ను కోరారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా ప్రాంతాల్లో ముస్లిం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాలలో తగు సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థలలో సదుపాయాలు మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. మైనార్టీలు వివక్షకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మైనారిటీ వర్గాల నుంచి కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ భేటీలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియలో జాప్యానికి తావు ఉండొద్దు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలని సూచించారు. బోధన్ - బాసర్ - భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జానకంపేట - బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ - నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్ యూ బీ నిర్మాణం, మేడ్చల్ నుండి ముద్ఖేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, ఎస్సారె-స్పీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితాన్నే మార్చేస్తాయి

**పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య వెల్లడి**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై 1(నేటి శుభోదయ): క్రీడలు జీవితాన్నే మార్చేస్తాయని జిల్లా సిపి సాయి చైతన్య అన్నారు.రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమం లో జిల్లా సిపి సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు జీవితాన్ని మార్చేస్తాయని, ఫుట్బాల్ ఎందుకు ఆడతారు, ఫుట్బాల్ అంటే ఏమిటి, ఫుట్బాల్ ఒక టీం గేమ్ అంటే ఆషామాషి క్రీడాకాదు ఫుట్బాల్ టెక్నిక్ తో ఆడాల్సిన గేమ్ కాబట్టి ఫుట్బాల్ ను రోజుకు నాలుగు గంటలైనా సాధన చేసినప్పుడే ఫుట్బాల్ క్రీడా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. చదువుతోపాటు క్రీడలు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 350 కోట్ల నిధులను క్రీడాభివృద్ధి కొరకు కేటాయించిందని చెప్పారు.నిజామాబాద్ జిల్లాలో క్రీడా మైదానాలు లేకుండా క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నారని జిల్లాలో అర్జున అవార్డు గ్రహీతలు ఉన్నారని ఆయన అన్నారు.ఓటమి చెందిన క్రీడాకారులు బాధపడకుండా గెలుపు కొరకు రోజు క్రీడలను సాధన చేయాలని ఆయన చెప్పారు.గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి రంగారెడ్డి జట్టు, ద్వితీయ బహుమతి నిజామాబాద్ జట్టు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య,జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు ఫుట్బాల్ కోచ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విస్తరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు



**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 1(నేటి శుభోదయ): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావదినోత్సవంసందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ బ్రాంచ్ మేనేజర్ శివ నారాయణ సింగ్ తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి గార్లు విశ్వవిద్యాలయం బ్రాంచ్లో కేక్ కట్ చేసినారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ యాదగిరి మాట్లాడుతూ 1955 ఇంపీరియల్ బ్యాంకు నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గా ఆవిర్భవించి గడిచిన 70 సంవత్సరాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన సేవలందిస్తుందస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతుందన్నారు. వినియోగదారులకు ఆర్థిక పరమైన లావాదేవీలతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అనేక సామాజిక సేవలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.8 లక్షల విలువైన అంబులెన్స్ వాహనాన్ని అందించినందుకు రిజిస్ట్రార్ బ్యాంకు మేనేజర్ను మరియు బ్రాంచి సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి గౌడ్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పాత నాగరాజు, ఆచార్య ఆరతి,డైరెక్టర్ పిఆర్ఓ డాక్టర్ పున్నయ్య బ్యాంకు సిబ్బంది రవీందర్ రాథోడ్,గిరిప్రసాద్,రమా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హాజీ గౌస్




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గత ప్రభుత్వంలో 3000 గా ఉన్న పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా ఇవ్వడం కూటమి ప్రభుత్వ తొలి విజయం అని టిడిపి నాయకులు ముస్లిం సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ అన్నారు. పామూరు మండలంలో స్థానిక సచివాలయ సిబ్బంది సహకారంతో ఒకే రోజు 90% పెన్షన్ లు పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నలుగురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఆరోగ్యకర సమాజ నిర్మాణం కొరకు పాటుపడలి డాక్టర్ అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతీ ఒక్కరం ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి ఆరోగ్యకర సమాజ నిర్మాణం కొరకు పాటుపడలని సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరవింద్ రామ్ అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య డాక్టర్ అరవింద్ రామ్, సీనియర్ ఆర్. యం. పి. వైద్యులు లక్ష్మీరాజం లను సన్మానించడమైనది. తదనంతరం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, తల్లిదండ్రులు జన్మ నిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని అన్నారు. విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా బావించాలని ఇష్టపడి చేసిన కార్యం మంచి ఫలితాలానిస్తుందన్నారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత,చక్కని ఆరోగ్య నియమావలి,సమన్వయ ఆహార పద్ధతుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి తరం విద్యార్థులు వైద్య విద్యను ఇష్టంగా ఎంచుకొని భావి తరాలకు బాసటగా ఉండే నవీన వైద్యుల సరసన నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన

### ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 1(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కారించి,పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని.పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు.రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు.రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందని” అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లోని సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

### ఇఫ్టు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు. బి భూమన్న



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగాసి కెమికల్ ఫ్యాక్టరీలో నిన్న జరిగిన ప్రమాదంలో 32 మంది కార్మికులు ఈరోజు వరకు మరణించడం అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని ఐ ఎఫ్ టి యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బి భూమన్న డిమాండ్ చేస్తూ శ్రద్ధానంద్ గంజిలో ప్రెస్ మీట్ నిర్వహించి ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం,లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని ఐ ఎఫ్ టి యు అభిప్రాయపడుతుంది. మరణించిన క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది.సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లిస్తూ కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వాలని, తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు( కార్మికులు) సంపూర్ణంగా కోరుకునే వరకు అందించాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు మల్లికార్జున్, ఐఎఫ్టియు నగర కార్యదర్శి ఎం శివకుమార్, ఐ ఎఫ్ టి యు నాయకులు రాజు, శంకర్, అన్వర్, వకీల్, మునీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బి. ఎడ్ బీపీ ఎడ్ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 1(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరంబి. ఎడ్/ బి.పి.ఎడ్ రెండవ,నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులుకు,బ్యాక్ లాగ్ 2021 విద్యా సంవత్సరం నుండి ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫీ 14-2025 వరకు చెల్లించ వచ్చును 100 రూపాయల అపరాధ రుసుముతో 15-2025 వరకు చెల్లించ వచ్చునని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్ ఒక ప్రకటనలు తెలిపారు.పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ పేర్కొన్నారు.**

# జిల్లాలో గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టండి

### కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### జిల్లా ఇన్చార్జి మంత్రి దానసరి అనసూయ సీతక్క



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ):జిల్లాలో గ్రూప్? రాజకీయాలను పక్కనపెట్టి గుడ్? కార్యకర్తలుగా పేరు తెచ్చుకోవాలని జిల్లా ఇన్?ఛార్జి మంత్రి సీతక్క పేర్కొన్నారు. నగర శివారులోని ఏవీఎం గార్డెన్?లో నిర్వహించిన జహీరాబాద్,నిజామాబాద్ పార్లమెంట్? విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు.నీళ్లు,నిధులు, నియామకాలు అని చెప్పిన బీఆర్?ఎస్? పార్టీ నిధులన్నింటినీ కేసీఆర్? కుటుంబసభ్యులు తరలించుకుపోతే,నీళ్లన్నీ కేసీఆర్ ఫామ్?హౌజ్?లోకి తరలించిందని, నియామకాలు వారి బంధువులకు కట్టబెట్టారని ఆరోపించారు. బీఆర్?ఎస్? ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలేశ్వరంగా



మారిందన్నారు.కేసీఆర్? వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని ఎద్దేవా చేశాడని,కాంగ్రెస్? ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ.500 అదనంగా ఇస్తోందన్నారు.ఈ నెల 4న హైదరాబాద్?లోని ఎల్?బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశాన్ని సక్సెస్ చేయాలని సీతక్క పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నట్లు తెలిపారు. ఒక తల్లి బిడ్డలా మనమంతా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### సన్నబియ్యం ఇస్తున్నది మనమే

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు.బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో 90 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్? ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు.కాంగ్రెస్? ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్? ఇస్తోందని,ఇలా కాంగ్రెస్? ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు.గత పదేళ్లలో రాష్ట్రాన్ని బీఆర్?ఎస్? ప్రభుత్వం నాశనం చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శించారు.దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏం సాధించారని బీజేపీ నాయకులను ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లు వాడకపోయినా దేశంలో వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణనంబర్?వన్?గా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీ సురేశ్? షెట్కార్?, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,భూపతిరెడ్డి,మదన్? మోహన్?, లక్ష్మీ కాంతారావు, సంజయ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఈరవత్రి అనిల్,జీవన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ ఛైర్మన్?? తాహెర్? బిన్ హందాన్, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్? అన్వేష్ రెడ్డి,నుడా ఛైర్మన్? కేశవేణు,నేతలు వీరం బొజ్జ బండి రవి,నర్సింగ్ రావు, నరేష్ యాదవ్ సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి,అరికెల నర్సారెడ్డి, కైలాస్ శ్రీనివాస్,ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వం లేని జాతి నశించిపోతుంది

### లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ మహాసభలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 1(నేటి శుభోదయ): జూలై 1 1997 లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిన రోజు. 29 సంవత్సరాల క్రితం లంబాడి హక్కుల పోరాట సమితి ఒక స్పష్టమైన రాజకీయ లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన సంస్థ. రాజకీయ పార్టీ కాదు ఒక కుల సంస్థ కానీ ఈ సంస్థకు ఒక రాజకీయ లక్ష్యం ఉంది ఈ రాజకీయ లక్ష్యంలో భాగంగా మొదటి స్లోగన్ మా తండాలు మా రాజ్యం,ఇట్టి స్లోగన్ ను నెరవేర్చుకొని ముందుగా 500 జనాభా కలిగిన తాండాలను



గ్రామపంచాయతీలుగా గుర్తింపు నివ్వాలని ప్రభుత్వంతో కొట్లాడి చర్చలు జరిపి మా తండాలు మారాజ్యానికి మొదటి మెట్టు గ్రామపంచాయతీల సాధన, భారత రాజ్యాంగంలో 74 వ సవరణ ద్వారా తీసుకురాబడిన పంచాయతీ రాజ్ చట్టం ఈరోజు 3,000 మంది సర్పంచులు 30 వేల మంది వార్డు సభ్యులు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ఎంపీటీసీ చొప్పున లంబాడ సోదరులు ఉన్నారంటే అది కేవలం మాతాండాలు మా రాజ్యం అనే స్లోగన్ ద్వారా ఈ లంబాడ హక్కుల పోరాట సమితి తోనే సాధ్యమైందని తెలంగాణలో 12672 పంచాయతీలు ఉంటే అందులో 3వేల పంచాయతీలు లంబాడ సోదరులవేనని 18 సంవత్సరాల తర్వాత లంబాడా హక్కుల పోరాట సమితి సాధించుకోవడం గర్వంగా ఉందని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన 29వ లంబాడా హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లంబాడ సోదరులు తమ సంస్కృతి సంప్రదాయాలను మరిపోతున్నారని, సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోతే తమను తాము మర్చిపోయినట్లేనని బ్రతికున్న చచ్చిన వారితో సమానమని అన్నారు. 18 సంవత్సరాల క్రితం మా తండాలు మా రాజ్యము సాధించుకునే కంటే ముందు రెండవ కండిషన్ గా మేమెంతనో మాకు అంత భాగము అని కూడా పెట్టుకున్నామని గిరిజనుల జనాభా ప్రకారం సమానమైన వాటా ఉండాలని సంస్థ ఏర్పడ్డ రోజే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు ఆయన అన్నారు. గ్రామపంచాయతీ చట్టసభలలో మండల చట్టసభలలో లంబాడాల ప్రాతినిధ్యం ఉందని కానీ పార్లమెంట్ అసెంబ్లీ స్థాయి ఎమ్మెల్యే మంత్రుల చట్టసభలలో ప్రాతినిధ్యం జనాభా తమాషా ప్రకారం లేదని అన్నారు. నాయకత్వం లేని జాతి నశించిపోతుంది అన్నారు. అనంతరం అన్ని జిల్లాల లంబాడ సోదరుల మండల జిల్లా రాష్ట్ర కమిటీలలో భాగస్వామ్యం కల్పిస్తూ అధికార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి మాజీ కార్పొరేటర్ చాంగు బాయి ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐయుకేఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### రైతంగా పోరాటాల బలోపేతం కోసమే ఏఐయుకేఎస్ జిల్లా మహాసభలు

### ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 1(నేటి శుభోదయ): ఏఐయుకేఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని,రైతంగా పోరాటాల బలోపేతం కోసమే ఏఐయుకేఎస్ జిల్లా మహాసభలని,ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం అన్నారు. మంగళవారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతు జిల్లాలోని మోర్తాడ్ మండల కేంద్రంలో కామ్రేడ్ కర్నాటి. యాదగిరి నగర్ లో అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్ ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రథమ మహాసభలను జులై 04- 2025 న నిర్వహించడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.జిల్లా మహాసభల్లో చెపట్టిన ఉధ్యమ రిపోర్ట్ ను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ పూర్తిగా రైతువ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకోచ్చాడని, ఎం ఎస్ పి చట్టంను చేస్తాం అని వ్రాత పూర్వక హామీని విస్మరించారని ఇలాంటి పరిస్థితిలో అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్ ) తన ప్రథమ మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు. ఇట్టి మహాసభలను రైతులు, అన్నివర్గాల ప్రజలు పాల్గోని విజవంతం చేయాలని ఆయన పిలుపును ఇచ్చారు.ఏ.ఐ. యు. కే. ఎస్. జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్ మాట్లాడుతు అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్ )తన జిల్లా ప్రథమ మహాసభలను జరుపుకోనున్నదని, మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని, సీపీఐ(ఎం. ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం, జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, సీపీఐ(ఎం. ఎల్.) మాస్ లైన్ జిల్లా నాయకులు జి. కిషన్ తదితరులు పాల్గొంటారు అన్నారు. మహాసభలను పెద్దఎత్తున పాల్గోని విజవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రెస్ మీట్ లో సీపీఐ(ఎం. ఎల్.) జిల్లా నాయకులు జి. కిషన్, అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్ ) జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, జిల్లా నాయకులు ఆర్. దామోదర్, ఎస్. పరమేష్, ఎం. లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు లో బహిరంగ మద్యం సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్..



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణ సిఐ ఎల్ వీరా నాయక్ మంగళవారం పొన్నూరు పట్నంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నటువంటి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని అందుకు శిక్ష అర్హులని అవగాహన కల్పించారు.వీరిని త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ వీరా నాయక్ మీడియాకు తెలిపారు...

# ఉద్యోగుల నియామకాల కోసం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తమ ఉద్యోగుల నియామకాల కోసం సుప్రీంకోర్టు రిజర్వేషన్లను ప్రతిపాదించింది. ఎస్‌సి, ఎస్‌టి తరగతులకు చెందిన సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు సుప్రీంకోర్టు మొదటిసారి అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ లైబ్రేరియన్స్, జూనియర్ కోర్టు అసిస్టెంట్స్ మరియు చాంబర్ అటెండెంట్స్ రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందనున్నారు. ఈ నిర్ణయాన్ని జూన్ 24న సుప్రీంకోర్టు ఉద్యోగులందరికీ జారీ చేసిన సర్క్యులర్‌లో తెలియజేశారు. రోస్టర్ లేదా రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు/ప్రాతినిధ్యాలు లేవనెత్తినట్లయితే, వారు వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కి తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది. ప్రసుత్తం అమలులో ఉన్న సర్క్యులర్ /రోస్టర్ ప్రకారం, సుప్రీంకోర్టులో ఉద్యోగులు 15 శాతం రిజర్వేషన్లు, ఎస్‌టి ఉద్యోగులు పదోన్నతుల్లో 7.5శాతం రిజర్వేషన్ పొందనున్నారు.

# సోమవారం ఇజ్రాయిల్ బాంబు దాడికి 95 మంది పాలస్తీనియన్లు మృతి



గాజా : గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకానికి ఎంతోమంది అమాయకులు బలవుతున్నారు. ఇప్పటికే వేలాది మంది ఇజ్రాయిల్ దాడులకు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా సోమవారం గాజాలోని కేఫ్, పాఠశాల, ఆహార సరఫరా పంపిణీ కేంద్రంపై ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 95 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. గాజాలో అక్సా ఆసుపత్రిపై జరిపిన దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. నిన్న జరిగిన దాడులు వల్ల గాజా నగరానికి ఉత్తర భూభాగంలోనే ఎక్కువమంది చనిపోయారు. ఉత్తర గాజానగరంలోని సముద్రతీరంలో ఉన్న కేఫ్ అల్-బకా కెఫెటేరియాపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడులకు 39 మంది మృతి చెందారు. డజన్ల మంది గాయాలపాలయ్యారు. మృతుల్లో జర్నలిస్టు ఇస్మాయిల్ అబూ హతాబ్ కూడా ఉన్నారు. ఇక కేఫ్‌కి వచ్చిన మహిళలు, చిన్నారులు కూడా మృతి చెందారు. 'ఇజ్రాయిల్ మమ్మల్ని బతకనివ్వదు. కేఫ్‌లో చిన్నారుల పుట్టనరోజులు కూడా జరుగుతున్నాయి. అలాంటి సమయంలోనే ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడి చిన్నపిల్లల్ని కూడా హతమార్చింది' అని దాడి జరిగిన సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి యాహ్యా షరీఫ్ అన్నారు.

# 'విహారయాత్ర'కు బయలుదేరిన సూపర్ ప్రీమియం ప్రధాని



న్యూఢిల్లీ : "తరచుగా ప్రయాణించే సూపర్ ప్రీమియమ్ ప్రధాని " ఐదు దేశాల 'విహారయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. 'కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు "తరచుగా విదేశాలకు ప్రయాణించే" మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుండి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ(ఎంఇఎ) వెల్లడించింది.

# ఏపీ హైకోర్టులో వైఎస్ జగన్‌కు ఊరట!




**అమరావతి,:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్‌ను పోలీసులు విచారించకుండా.. న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు ఏజీ 2 వారాల గడువు కోరగా.. విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. దాంతో పోలీసులకు, కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటనకు వైఎస్ జగన్ వెళ్తుండగా.. వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ కారణంగానే సింగయ్య మృతి చెందాడని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ జగన్‌తో పాటు పలువురు నేతలు క్వాష్ పిటిషన్లు వేశారు. వాటన్నింటిని హైకోర్టు విచారణ జరుపుతోంది. ఈరోజు కేసు విచారణపై తదుపరి చర్యలు నిలిపి వేస్తూ ఏపీ హైకోర్టు స్టే విధించింది. కేసు విచారణలో పురోగతి ఏం ఉందని న్యాయమూర్తి ఏజీని ప్రశ్నించింది.

# ప్రాజెక్టులతో పర్యావ'రణం'



విభిన్న సంస్కృతులు, కీలక పర్యావరణ వ్యవస్థలతో జీవవైవిధ్య హాట్ స్పాట్ ఈశాన్య భారతం. వనరుల దోపిడీకి నెలవుగా మారింది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకునే యత్నాలు చేస్తున్నాయి. అసోంలోని గౌహతి సమీపంలో సోనాపూర్‌లో జరిగిన రెండో జియాలజీ, మైనింగ్ శాఖ మంత్రుల సమావేశంలో ఇదే అంశం ప్రధాన చర్చనీయాంశం అయింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఖనిజ సంపన్న భూమిని గుర్తించింది. దీనివల్ల దాదాపు 3 వేల విభిన్న గనులు ఉపయోగంలోకి వస్తాయి. అదే సమయంలో సిక్కింలోని తీస్తా, అరుణాచల్ ప్రదేశ్ లోని సియాంగ్ వంటి నదులపై భారీ ఎత్తున డామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేందుకు పెద్ద ఇంధన కంపెనీలు, ప్రభుత్వ రంగంలోని నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్ఇఇపిసిఒ) వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వాలు చొరవతో ఆర్థికాభివృద్ధికి హామీ ఇస్తున్నా, తీవ్రమైన పర్యావరణ, సామాజిక ముప్పు పొంచి ఉంది. ఈశాన్య భారతం పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పాదకత, టూరిజం, మొత్తం సుస్థిరతకు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. పరిఢవిల్లుతున్న ఖనిజాలు, వాగ్దానాలు, ప్రమాదాలు ఈశాన్య ప్రాంతంలో సున్నపురాయి, బొగ్గు, చమురు వంటి ముఖ్యమైన ఖనిజ సంపద ఉంది. మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వాలు, చమురు అన్వేషణ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు)లో ప్రయత్నిస్తున్నాయని కేంద్ర గనుల శాఖమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జిఎస్ఐ సాగిస్తున్న పరిశోధనలు ఈ ప్రాంతాన్ని మైనింగ్ హబ్‌గా మారుస్తుందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు అన్నారు. అసోంలోని దిమా హసావో జిల్లాలోని ఉమ్రాంగ్సో ప్రాంతంలో ఏడు సున్నపురాయి బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. ఇప్పటికే ఐదు బ్లాక్‌ల వేలం పూర్తయింది. మిగిలిన రెండు బ్లాక్‌లను 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలం నాటినుంచి ఈశాన్య భారతంలో వనరుల దోపిడీ సాగుతోంది.

అప్పట్లోనే చమురు అన్వేషణ, వనరుల వెలికితీత సాగింది. భారతదేశం చమురు, ఖనిజ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతున్నప్పటికీ స్థానిక ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడడం లేదు. అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు ఈ ఖనిజ సంపదవల్ల వస్తున్న సంపద, ఆదాయం తక్కువ. ఈ ప్రాంతంలో మైనింగ్‌ను క్రమబద్ధీకరించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టం అవుతోంది. పర్యావరణ వ్యవస్థ కూడా క్షీణిస్తోంది. అసోంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో ర్యాట్ -హోల్ బొగ్గు తవ్వకాలవల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రాణ నష్టం అందుకు ఉదాహరణ. చెట్ల నరికివేత, అటవీ నిర్మూలన, కొండలు యథేచ్ఛగా తవ్వివేయడం, చిత్తడి నేలల నాశనం కారణంగా ఈ ప్రాంతంలో తరచు కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోంది. పెద్ద ఎత్తున మైనింగ్ వల్ల పర్యావరణానికి, ఈ ప్రాంత సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమించేలా ఉంది. ఒకపక్క ఖనిజాల తవ్వకం, మరో పక్క జలవిద్యుత్ ఈశాన్య ప్రాంతం బిజీగా చేసింది. సిక్కింలోని తీస్తా, అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదులపై పెద్ద ఆనకట్టలను నిర్మిస్తున్నారు. పెద్ద ఇంధన కంపనీలు, ప్రభుత్వ రంగ ఎన్ఇఇపిసిఒ ఈ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. వాటిలో 2,000 మెగావాట్ల సుబన్సరి దిగువ జలవిద్యుత్ ప్రాజెక్టు, సియాంగ్ ఎగువన బహుళార్థ సాధక ప్రాజెక్టు ఉన్నాయి. 520 మెగావాట్ల తీస్తా స్టేజ్ 5 ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ మధ్య రద్దు చేశారు. ఈ ప్రాంతంలోని నదులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇంధనం, ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు చేశారు. కానీ, ఇవి పర్యావరణానికి గణనీయంగా ముప్పుగా మారాయి. సామాజికంగా చాలా నష్టాన్ని తెస్తాయి. ఆనకట్టల నిర్మాణం నదీప్రాంత పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుంది. అడవులు, వ్యవసాయ భూములను ముంచెత్తుతాయి. స్థానిక ప్రజలు స్థానభ్రంశం పొందుతారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ నది అక్కడి ఆదివాసులు, గిరిజన తెగలకు జీవనాడి. ప్రతిపాదనలో ఉన్న మెగా ఆనకట్టలవల్ల ముప్పును ఎదుర్కొంటున్నారు. ఆనకట్టలు నీటి ప్రవాహాన్ని మార్చగలవు జీవవైవిధ్యాన్నీ నాశనం చేయగలవు. ఇప్పటికే భూకంపాలకు గురయ్యే ప్రాంతంలో భూకంప ప్రమాదాలను మరింత పెంచుతాయి. సిక్కింలోని తీస్తా నది ఒకప్పుడు సహజమైన నీటి వనరు. దానిపైన భారీ ప్రాజెక్టులు వచ్చాయి. తీస్తా స్టేజ్ 3, 4 వంటి ప్రాజెక్టులవల్ల నదీ గర్భం క్షీణించింది ప్రవాహ వేగం తగ్గింది. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలను పెంచేందుకు తోడ్పడింది. 2013లో సిక్కింలోని తీస్తా డ్యామ్ తెగిపోవడంతో వరదలు సంభవించి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటన ఈ ప్రాంతం ఇలాంటి ప్రాజెక్టులకు ఎంత దుర్బలంగా ఉంటుందో తెలుపుతోంది. ఎన్ఇఇపిసిఒ ప్రమేయం, రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ చర్యల కన్నా పవర్ ఉత్పత్తికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రాజెక్టుల ప్లానింగ్ లోపాలవల్ల ఆనకట్టల దిగువ వరదలకు, నేలకోత మత్స్య సంపద నష్టానికి దారితీస్తున్నాయి. ప్రజల వ్యవసాయం, జీవనోపాధిపైన ప్రభావం చూపాయి. తీస్తా వంటి నదులపై బహుళ ఆనకట్టల కారణంగా సిక్కింలో కీలకమైన పర్యావరణాన్ని దెబ్బతీసింది. ప్రాజెక్టులతో సుందరమైన ప్రకృతి దృశ్యాలు కనుమరుగయ్యాయి. కార్పొరేట్ దిగ్గజాల మద్దతుతో బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు ప్రాజెక్టుల మంజూరుపైనే తప్ప స్థానిక ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణను పట్టించుకోవడం లేదని, లాభాలు, జాతీయ ఇంధన లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని పర్యవరణ నిపుణులు వాదిస్తున్నారు. ఈశాన్యంలోని కొండ ప్రాంతాలు, భూకంపాలుకు నెలవు. ఇక్కడి దట్టమైన అటవీప్రాంతం కీలకమైనది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలలో కొండచరియలు విరిగి పడే ముప్పు ఉంది. మైనింగ్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకోసం అటవీ నిర్మూలన, కొండలను తవ్వివేయడం వల్ల, చిత్తడి నేలలను చదునుచేయడం వల్ల పర్యావరణ సమస్య మరింత హెచ్చుతుంది. ఆనకట్టల వల్ల నదీ తీరాలు మార్పునకు లోనై, ఆకస్మికంగా ప్రవాహాలు పెరిగే ప్రమాదం మరింత హెచ్చుతుంది. వీటి వల్ల కొండచరియలు విరిగిపడడం, వరదలకు దారితీస్తుంది. వరద నియంత్రణ, జీవవైరుధ్యానికి కీలకమైన ఈ ప్రాంతంలో భూములు ఆక్రణలకు గురవుతాయి. ఫలితంగా పర్యావరణ ప్రమాదాలు హెచ్చుతాయి. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఈశాన్య ప్రాంత ఖనిజ, జలవిద్యుత్ సామర్థ్యం ఆర్థిక వృద్ధిని నడిపించగలదు. మైనింగ్, ఆనకట్టల నిర్మాణాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు కఠినమైన నిబంధనలు అనుసరించడం, పర్యావరణ ప్రభావం అంచనా సమాజ ప్రమేయం చాలా అవసరం. మైనింగ్ విషయంలో శాస్త్రీయ పద్ధతులనే అనుసరించాలి. ర్యాట్ హోల్ మైనింగ్ కార్యకలాపాలను నిషేధించాలి. ఆనకట్టలు ప్రాజెక్టులు పర్యావరణానికి అంతరాయాన్ని తగ్గించడానికి, చిన్న, నదీ ప్రవాహాల వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు స్థానిక వనరుల వల్ల నేరుగా ప్రయోజనం పొందేలా చూడాలి. పర్యాటకం, సేంద్రీయ వ్యవసాయం, పునర్వినియోగ ఇంధన ప్రత్యామ్నాయాలు, సౌరశక్తి, సూక్ష్మ- జలవిద్యుత్ ప్రాజెక్టులువంటి పెట్టుబడి పెట్టాలి. ఈ ప్రాంతంలోని చిత్తడి నేలలు, అడవులు, నదులను సంరక్షించడం, పర్యావరణ పరంగానే కాక ఆర్థిక అవసరం కాదు. దీనివల్ల వ్యవసాయం, టూరిజం, సాంస్కృతిక వారసత్వానికి మద్దతు లభిస్తుంది. ఈశాన్య ప్రాంతం ఒక కీలక దశలో ఉంది. ఈ ప్రాంతంలో ఖనిజసంపద, జలవిద్యుత్ సామర్థ్యం అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ, మైనింగ్, మెగా- డ్యామ్‌ల ద్వారా జరుగుతున్న దోపిడీ ప్రస్తుతం పరిణాలు ఈశాన్య ప్రాంతాన్ని పర్యావరణపరంగా, సామాజిక పరంగా విపత్తు ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు, బడా ఇంధన సంస్థలతో కలిసి చమురు వెలికితీత, మైనింగ్‌పరమైన వివాదాల వంటి గత తప్పులనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. స్వల్పకాలిక లాభాల కంటే, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్ ఆర్థిక ఆకాంక్షలను సమతుల్యంచేయడం, దాని పర్యావరణ సాంస్కృతిక ప్రత్యేకతను కాపాడుకోవడంపై ఆధారపడి ఉంది. బాధ్యతాయుతమైన పాలన సమగ్ర అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతం పురోగతికి నమూనాగా ఉద్భవించగలదు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ అసమ్మతి!



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది. డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్‌ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్‌ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# నష్టాల మామిడి



ధాన్యం, మిర్చి, పొగాకు, అరటి, కోకో, పామాయిల్, కాఫీ, జీడి తాజాగా మామిడి రైతులూ ఆ వరుసలో చేరిపోయారు. పండించిన మామిడి కాయలకు కనీస ధర లేక ఎక్కడ అమ్ముకోవాలో తెలీక ప్రభుత్వ భరోసా కరువై గగ్గోలు పెడుతున్నారు. కన్నబిడ్డల్లా తమ చేతులతో పెంచుకున్న తోటలను నరికేస్తున్న దైన్యం మామిడి రైతులది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటువంటి విపత్కర దృశ్యాలు సాగు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మామిడిని పండ్లల్లో రారాజుగా పిలుస్తారు. అటువంటి మామిడిని సాగు చేసిన రైతు పుట్టెడు కష్టాల్లో కూరుకుపోవడం ఘోర వైపరీత్యం. ఎప్పటి నుంచో చిత్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి. తోతాపురి రకం విస్తారంగా సాగవుతుంది. ఎరువులు, పురుగు మందులు, కోత, రవాణా అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రైతు తక్కువలో తక్కువ పాతిక ముప్పై వేల ఖర్చు వస్తుంది. ఎకరాకు కనీస దిగుబడి పది టన్నులు. కాగా రైతుకు కిలో రూ.3 కూడా రావట్లేదు. చాలా వరకు ఒకటి రెండు రూపాయలకే కొంటున్నారు. ఇంతలా ధర పతనమైన పక్షంలో రైతుకు కన్నీరు తప్ప మరేం మిగులుతుంది? ఆ ఆక్రందనలో పుట్టిందే చెట్ల నరికివేత గోస! రైతుల ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి గుజ్జు ఫ్యాక్టరీలు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని, సర్కారు రాయితీ కలుపుకుంటే 12 అవుతుందని లెక్కలు చెప్పింది. సర్కార్ చెప్పిన ధరకు కొనే నాధుడు లేడు. తమ ధర తమదేనని ఫ్యాక్టరీలు మొరాయిస్తున్నాయి. తమ వద్ద గుజ్జు నిల్వలు పేరుకుపోయాయని పొగాకు కంపెనీలకుమల్లే వల్లె వేస్తున్నాయి. ఫ్యాక్టరీల వద్దకు రైతులు తీసుకొచ్చిన లోడ్‌లను రోజుల పర్యంతం అన్‌లోడ్ చేయకుండా నిలిపేస్తున్నాయి. లేదంటే తిప్పి పంపుతున్నాయి. కోసిన కాయలు చెడిపోతుండటంతో రైతుల ఆందోళన అధికమవుతోంది. మరోవైపు మండీలలోనూ ధర తక్కువగా ఉంది. గుజ్జు ఫ్యాక్టరీలకు తోలితే ప్రభుత్వ సబ్సిడీ అయినా వస్తుందని రైతులు అనివార్యంగా ఫ్యాక్టరీలను ఆశ్రయిస్తుండగా ఈ అవకాశాన్ని అవి తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నాయి. పల్ప్ పరిశ్రమలు మద్దతు ధర అమలు చేయకపోయినా, రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నా ప్రభుత్వానిది చోద్యమే. చిత్తూరు జిల్లాలో అతిపెద్ద జ్యూస్ ఫ్యాక్టరీ అధికార టిడిపికి చెందిన ముఖ్య నాయకుడిదేనన్నది బహిరంగ రహస్యం. ఆ ఫ్యాక్టరీ చేత కనీస మద్దతు ధర అమలు చేయిస్తే తతిమ్మా సంస్థలూ సర్దుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకాలో మామిడి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పల్ప్ సంస్థలపై చర్యలకు సిద్ధం కావడంలేదు. రాష్ట్రంలో మామిడి పంట 12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. తోతాపురి సాగు ఎక్కువ కాగా చిత్తూరులోనే గరిష్ఠంగా ఆ రకం సాగవుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. సీజన్‌లో ధరలు తగ్గకుండా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. ఎప్పటికో కూసింత సబ్సిడీ ఇస్తామని, కనీస ధర ప్రకటించి, దాని అమలును పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం. మామిడి గుజ్జు దేశీయ వినియోగంతో పాటు విదేశాలకూ ఎగుమతవుతుంది. ఆ విధంగా ఫ్యాక్టరీలు లాభాలు పోగేసుకుంటాయి. రైతుల దగ్గరకొచ్చేసరికి ధర తగ్గిస్తున్నాయి. రాష్ట్రంలో టెక్నాలజీతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం 'విజన్ 2047'ను ఆవిష్కరించింది. ధాన్యం వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే తోటలు పెంచమంటోంది. గ్రోత్ ఇంజన్ పంటలుగా పేర్కొన్న పామాయిల్, కోకో వంటి పంటలకు ధర కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. ఐ.టి, ఎ.ఐ, విజిలెన్స్ ఏమయ్యాయో తెలీదు. మామిడి రైతుకు తాను ప్రకటించిన కనీస ధర కిలో రూ.12 దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే మామిడి రైతుల ఆత్మహత్యలనూ రాష్ట్రం చూడాల్సి వస్తుంది. పొగాకు, పసుపు, మిర్చికి మల్లే మామిడికీ బోర్డు నెలకొల్పి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్ సహేతుకమైనది. దానిపై ప్రభుత్వం ఆలోచించాలి.



# అంతర్జాతీయ క్రికెట్ వదిలి టీ20ల్లో ఆడుకో'- కరుణ్ నాయర్ కు ఓ ప్రముఖ క్రికెటర్ సలహా!

### భారత జట్టులో మళ్లీ ఆడే అవకాశం పొందిన నాయర్?- ?

### 8 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ- తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాయర్?!



భారత క్రికెటర్? కరుణ్? నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ ?సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంఛైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్? మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. టీమ్‌ఇండియా ప్రకటించిన 18 మంది సభ్యుల బృందంలో ఒకడిగా చోటు దక్కించుకున్నాడు.

**'ఇంటర్వ్యూలో కరుణ్?నాయర్'?**

'నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్?లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు. ప్రస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా గంభీర్?, నాయర్?ను ఉద్దేశించి కొన్ని మాటలు మాట్లాడారు. 'మీరు ఎన్ని పరుగులు చేసినా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎప్పటికీ వదులుకోని మనస్తత్వం. అదే మిమ్మల్ని తిరిగి జట్టులోకి తీసుకువచ్చింది. ఇది మొత్తం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే విషయం' అని అన్నాడు. అలాగే కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్న కరుణ్ టీమ్‌ఇండియాకు ఎంతో మేలు చేస్తాడని గౌతమ్ గంభీర్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. కరుణ్? నాయర్ 2023-2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తాంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో చిరస్మరణీయమైన ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. అలాగే 2024-2025 రంజీ ట్రోఫీలో విదర్భకు ప్రాతినిధ్యం వహించిన అతడు 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లో ఏకంగా 779 పరుగులు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024, 2025లో (టీ20) ఆరు ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు.

# టీమ్ ఇండియా హెడ్? కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్- ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం!

### భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్- తల్లి అనారోగ్యంతో ఇండియాకు వచ్చిన గౌతమ్ గంభీర్?- టీమ్ ఇండియాకు హెడ్ కోచ్?గా వీవీఎస్ లక్ష్మణ్



టీమ్ ఇండియా హెడ్? కోచ్?గా వీవీఎస్? లక్ష్మణ్ బాధ్యతలు? చేపట్టనున్నట్లు సమాచారం. తల్లి అనారోగ్యం వల్ల గౌతమ్ గంభీర్? అందుబాటులో ఉండే పరిస్థితులు లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. గంభీర్ తప్పుకోవడానికి కారణం ఏమిటి? ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌కు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, కొత్త సారథి శుభ్‌మన్ గిల్ టీమ్ ఇండియాకు నేతృత్వం వహిస్తున్నాడు. దీనితో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే ఈ సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లకు టీమ్ ఇండియా హెడ్? కోచ్ గౌతమ్? గంభీర్ అందుబాటులో ఉండే పరిస్థితులు కనిపించడం లేదు. తన తల్లి ఆరోగ్యం పరిస్థితుల నేపథ్యంలో అతను ఇప్పటికే ఇంగ్లాండ్ నుంచి భారత్?కు తిరుగుపయనమయ్యాడు. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా హెడ్? కోచ్ బాధ్యతలను నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ఛైర్మన్ వీవీఎస్ లక్ష్మణ్ చేపట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అండర్-19 జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అందువల్లనే లక్ష్మణ్ కూడా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో గంభీర్ తిరిగి వచ్చేంత వరకు టీమిండియాకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది. గతంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌కు వీవీఎస్? లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరించారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ జూన్ 20న లీడ్స్‌లో మొదలవుతుంది. అయితే గౌతమ్ గంభీర్ తిరిగి ఇంగ్లాండ్ ఎప్పుడు వెళ్తాడన్న దానిపై స్పష్టమైన సమాచారం లేదు.

# బుమ్రా-గిల్ అదిరిపోయే స్కెచ్..







టీమిండియా గెలుపు కోసం పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాతో కలసి స్కెచ్ వేస్తున్నాడట కెప్టెన్ శుభ్‌మన్ గిల్. ఇంగ్లండ్ బెండు తీసేందుకు భారీ ప్లాన్స్ రచిస్తున్నాడట. మరి.. ఆ స్కెచ్ ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్‌కు జోరుగా సిద్ధమవుతోంది భారత జట్టు. 5 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టు బెండు తీయాలని భావిస్తోంది టీమిండియా. ప్రతికూల పరిస్థితులు భయపెడుతున్నా తగ్గేదేలే అని అంటోంది. ప్రాక్టీస్ సెషన్స్‌లో గంటల కొద్దీ శ్రమిస్తున్న మెన్ ఇన్ బ్లూ.. ప్రత్యర్థి జట్టును వదలొద్దనే పంతంతో కనిపిస్తోంది. ఈ తరుణంలో పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాతో కలసి అదిరిపోయే స్కెచ్ వేస్తున్నాడట కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్. ఇంగ్లండ్ పసిగట్టే లోపే వేసేయాలని చూస్తున్నాడట. మరి.. గిల్ వ్యూహం ఏంటి.. అనేది ఇప్పుడు చూద్దాం.. ఐపీఎల్‌కు ముందు వరకు గాయంతో బాధపడిన బుమ్రా.. క్యాష్ రిచ్ లీగ్‌లో ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ టోర్నీలో అదరగొట్టిన ఏస్ పేసర్.. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో దుమ్మురేపాలని చూస్తున్నాడు. పేస్, స్వింగ్.. ఇలా తన బౌలింగ్‌కు బాగా నప్పే కండీషన్స్‌లో ఆతిథ్య జట్టు బెండు తీయాలని అనుకుంటున్నాడు. అయితే పూర్తిగా కోలుకోనందున బుమ్రా ఎన్ని మ్యాచులు ఆడతాడో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. అతడు 3 టెస్టులే ఆడతాడని సెలెక్టర్లు చెప్పినా.. ఆ మూడు టెస్టులు ఏవో క్లారిటీ ఇవ్వలేదు. హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా బుమ్రా ఏయే మ్యాచుల్లో ఆడతాడో బయటపెట్టడం లేదు.

**మొత్తం సిరీస్‌కు..**

బుమ్రా 2 లేదా 3 కంటే ఎక్కువ టెస్టుల్లో ఆడబోడని భారత క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. కానీ గిల్ ప్లానింగ్ మరోలా ఉందట. జట్టుకు అవసరమైన సమయంలోనే అతడ్ని బౌలింగ్‌కు దించాలని ప్లాన్ చేస్తున్నాడట. వికెట్లు కావాల్సిన దశలో, ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాల్సిన సమయంలోనే బుమ్రా చేతికి బంతి ఇవ్వాలని భావిస్తున్నాడట. జస్‌ప్రీత్ ఎప్పుడెప్పుడు బౌలింగ్‌కు దిగుతాడా? అనే ఆలోచనలతో ఇంగ్లండ్‌ను వెయిటింగ్‌లో ఉంచి.. హఠాత్తుగా అతడ్ని దింపి షాక్ ఇవ్వాలని చూస్తున్నాడట. అంతేకాదు.. ఒక్కో మ్యాచ్‌కు అవసరమైనప్పుడే వాడుకుంటూ మొత్తం సిరీస్ అతడి సేవలు వినియోగించుకోవాలని గిల్ ఆలోచనలు చేస్తున్నాడట. దీనికి బుమ్రా ఓకే చెప్పాడని.. ఫిట్‌నెస్ విషయంలో ఇబ్బందులు రానంత వరకు ఈ విషయంలో వెనుకాడేది లేదని మాట ఇచ్చాడని తెలుస్తోంది. ఈ ప్లాన్ గనుక వర్కౌట్ అయితే ఇంగ్లండ్‌కు దబిడిదిబిడేనని నెటిజన్స్ అంటున్నారు.

# హైదరాబాద్‌లో 3,169 కోట్ల విలువైన "ది కాస్కేడ్స్ నియోపోలిస్" మెగా ప్రాజెక్ట్ ప్రారంభం




హైదరాబాద్, జూన్ 19, 2025: జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియాలిటీల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పి హైదరాబాద్‌లో "ది కాస్కేడ్స్ నియోపోలిస్" పేరిట 3,169 కోట్ల లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. 63 అంతస్తుల ఐదు టవర్లుగా, 217 మీటర్ల ఎత్తుతో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక నిర్మాణం 2030 నాటికి పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. 7.34 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్ట్‌లో 1,189 అపార్ట్‌మెంట్లు, 10 ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు, 7-అంతస్తుల సౌకర్య కాంప్లెక్స్, 50,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్, స్కై లాంజ్, ఇన్ఫినిటీ పూల్, హెలిప్యాడ్లు, స్కై బ్రిడ్జిలు ఉంటాయి. యుహెచ్ఏ లండన్, కూపర్స్ హిల్ (సింగపూర్), బురో హాపోల్డ్ (యుకె) వంటి ప్రపంచ స్థాయి డిజైన్ కన్సల్టెంట్లు దీన్ని రూపకల్పన చేశారు. స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, పర్యావరణ అనుకూలత, విలాసవంతమైన జీవనశైలి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. వర్షపు నీటి సంరక్షణ, సౌర శక్తి వినియోగం, గాలి శుద్ధీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితానికి ప్రాధాన్యత ఇచ్చారు. WELL, IGBC ప్లాటినం ప్రీ-సర్టిఫికేషన్‌లకు అర్హత సాధించాలన్నది లక్ష్యంగా ఉంది. ఎస్‌బీఐ నుంచి రూ. 900 కోట్ల నిధులతో, అన్ని చట్టపరమైన అనుమతులతో, సమయపాలనతో, విశ్వసనీయతతో అభివృద్ధి చేస్తామని భాగస్వాములు శ్రీ కార్తీష్ రెడ్డి, లక్ష్మీ నారాయణ జి, శరత్ వి తెలిపారు. "ఇది జీవనానికి మించిన అనుభూతిని అందించేందుకు రూపొందించబడింది" అని వారు వ్యాఖ్యానించారు.

# ఆ రోజునే ఇండో-పాక్ ఫైట్.. ఫ్యాన్స్‌కు పూనకాలే!




భారత్-పాకిస్థాన్ నడుమ దాదాపుగా అన్ని సంబంధాలు తెగిపోయాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఇండియా ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం, బదులుగా శత్రుదేశం కూడా దాడులకు తెగబడటం, వాటిని మన రక్షణ బలగాలు సమర్థంగా తిప్పికొట్టడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గినప్పటికీ సంబంధాల్లో మాత్రం ప్రతిష్టంభన కొనసాగుతోంది. క్రికెట్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. శత్రుదేశంతో క్రికెట్ రిలేషన్స్‌ను పూర్తిగా తెంచేసే దిశగా బీసీసీఐ సమాలోచనలు చేస్తోందని వినిపిస్తోంది. ఈ తరుణంలో భారత్-పాకిస్థాన్ వరల్డ్ కప్ వార్‌పై ఓ అప్‌డేట్ వచ్చింది. ఇరు జట్లు త్వరలో బరిలోకి దిగి తాడోపేడో తేల్చుకోనున్నాయని తెలుస్తోంది. మరి.. ఇండో-పాక్ క్రికెట్ వార్ ఏ రోజు జరగనుందో ఇప్పుడు చూద్దాం..

**పాక్ మ్యాచులు అక్కడే..?**

ఐసీసీ ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025లో భాగంగా భారత మహిళలు-పాకిస్థాన్ మహిళల నడుమ కీలక మ్యాచ్ జరగనుంది. అక్టోబర్ 5వ తేదీన జరిగే ఈ పోరుకు కొలంబోలోని ప్రేమదాస స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందని తెలుస్తోంది. పాకిస్థాన్ జట్టు ఆడే అన్ని మ్యాచులు ఈ మైదానంలోనే జరుగుతాయని సమాచారం.



ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టీమిండియా మ్యాచుల విషయంలో భారత క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో ఇండో-పాక్ ఉమెన్స్ టీమ్స్ మ్యాచ్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించనున్నారని వినిపిస్తోంది.

**ఆ కోపంతోనే..!**

మహిళల ప్రపంచ కప్-2025కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. టోర్నీలో 28 మ్యాచులు జరగనున్నాయి. నవంబర్ 2న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో మెగా టోర్నీ ముగుస్తుంది. బెంగళూరుతో పాటు గుహవాటి, విశాఖపట్నం మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు భారత జట్టును తమ దేశానికి బీసీసీఐ పంపకపోవడంతో కోపంతో రగిలిపోతున్న పాకిస్థాన్.. ఉమెన్స్ వరల్డ్ కప్‌కు తమ టీమ్‌ను ఇండియాకు పంపేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండో-పాక్ మ్యాచ్‌ను కొలంబోలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించిందని సమాచారం. పాక్ జట్టు గెలుపోటములను బట్టి సెమీస్, ఫైనల్స్‌ను భారత్‌లో నిర్వహించాలా? లేదా కొలంబోలో జరపాలా? అనేది తేల్చుతారట.




## లక్షల మందిని మోసం చేస్తున్న సమంత.. నెట్టింట హాట్ టాపిక్‌గా
# మారిన సిరియాక్ పోస్ట్.. దుమ్మెత్తిపోస్తున్న నెటిజన్లు

, సినిమా: టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత కు మయోసైటీస్ రావడంతో గత రెండేళ్ల నుంచి ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. ఇక ఇటీవల ఓ పాడ్ కాస్ట్ ద్వారా పలు విషయాలు చెప్తుంది. అలాగే నిర్మాతగానూ మారి 'శుభం' చిత్రాన్ని తెరకెక్కించింది. అయితే ఈ సినిమా మే 9న థియేటర్స్‌లోకి వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక ఇప్పుడు ఓటీటీలోనూ రాణిస్తోంది. అయితే సమంత సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ పలు పోస్టులు పెడుతోంది. అయితే ఆమె ఇటీవల పెట్టిన పోస్ట్‌పై నెట్టింట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పుడు సమాచారం అందిస్తుందంటూ ఓ డాక్టర్ సంచలన పోస్ట్ పెట్టడంతో అది కాస్త హాట్ టాపిక్‌గా మారింది. అసలు ఆమె దేని గురించి పోస్ట్ పెట్టిందనే దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.. ఆ హీరోతో గుర్రంపై అలాంటి పోజు పెట్టిన యంగ్ హీరోయిన్.. ఆ పార్ట్ చూపిస్తూ రచ్చ.. సమంత (నికోటినామైడ్ మోనోన్యూక్లియోటైడ్' సప్లిమెంట్లను ప్రమోట్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటుంది. ఆమె చెప్పేవన్నీ అబద్దాలేనని ప్రముఖ డాక్టర్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ సంచలన పోస్ట్ పెట్టాడు. ఈప్రొడక్ట్స్ వాడితే శక్తి పెరుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని ఆమె చెప్పింది. సమంత ఓ సైన్స్ తెలియని నటి. ఆ కంపెనీ మోసపూరితమైనది. నాడ్ అనేది శరీర జీవక్రియకు ముఖ్యమైన కోఎంజైమ్. అయితే అనేది నాడ్ స్థాయిలను పెంచుతుందని, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని ప్రచారంలో ఉన్న ఒక సప్లిమెంట్. చాలామంది ను వృద్ధాప్యాన్ని తగ్గించే అద్భుత ఔషధంగా మార్కెట్ చేస్తున్నారు. దీనికి శాస్త్రీయ ఆధారాలు కూడా లేవు. దీనివల్ల శరీరం శోషణకు గురవుతుంది. అవయవాలకు చేరుతుందని ఎటువంటి ఆధారాలు లేవు. అని పెట్టాడు. అంతేకాకుండా దీనికి సంబంధించిన పలు షాకింగ్ విషయాలను వెల్లడించారు. కొన్ని లక్షలమంది ఫాలోవర్స్‌ను మోసం చేస్తుదని అన్నారు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఫ్రాడ్ సప్లిమెంట్లను ప్రచారం చేస్తున్నందుకు తిట్టిపోస్తున్నారు.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



ఓటీటీలోకి ఎప్పటికప్పుడు ఏదో ఓ కొత్త సినిమా లేదా వెబ్ సిరీస్ వస్తూనే ఉంటుంది. గతవారం అలా 30కి పైగా స్ట్రీమింగ్‌లోకి వచ్చాయి. ఈ వారం కూడా పలు తెలుగు స్ట్రెయిట్ మూవీస్, డబ్బింగ్ చిత్రాలు ఓటీటీల్లోకి రాబోతున్నాయి. వాటి సంగతి అలా పక్కనబెడితే ఓ సూపర్ నేచురల్ థ్రిల్లర్ సిరీస్ ఇప్పుడు అందుబాటులోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఫస్ట్ లుక్ ప్రకటించడంతో స్ట్రీమింగ్ తేదీని కూడా ఖరారు చేశారు. యూట్యూబర్ అభిజ్ఞ కానిస్టేబుల్‌గా నటిస్తున్న ఈ థ్రిల్లర్?కి 'విరాటపాలెం' అనే టైటిల్ నిర్ణయించారు. ఇది వెబ్ సిరీస్‌గా రాబోతుంది. పొల్లూరు కృష్ణ దర్శకుడు. జూన్ 27న అంటే వచ్చే వారం నుంచి ఇది జీ5లో స్ట్రీమింగ్ కానుందని పోస్టర్ రిలీజ్ చేసి మరీ ప్రకటించారు. ఫస్ట్ లుక్ బట్టి చూస్తే ప్రధాన పాత్రధారి కానిస్టేబుల్, వెనక చాలామంది కొత్త పెళ్లి కూతుళ్లు, ఆ వెనక అమ్మవారి విగ్రహం ఉంది. చూస్తుంటే ఆసక్తికరంగానే ఉంది. 1980ల నాటి మారుమూల, భయానక గ్రామమైన విరాటపాలెం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరికి ఉన్న శాపం, ప్రతి వధువు తన పెళ్లి రోజే మరణించడం, దీంతో దశాబ్ద కాలంగా ఏ వివాహం జరగకపోవడం లాంటి అంశాలతో కథ ముందుకు సాగుతుంది. అలా చివరకు పెళ్లిళ్లు అనేవి జరగకుండా గ్రామం భయంతో స్తంభించిపోతుంది. ఓ పోలీసు కానిస్టేబుల్ (అభిజ్ఞ) ఆ గ్రామానికి రావడం, అక్కడి శాపం గురించి తెలుసుకోవడం, ఆ రహస్యాన్ని ఛేదించడం అనే ఉత్కంఠభరితమైన కథనంతో అందరినీ ఆకట్టుకునేలా ఈ సిరీస్ ఉండబోతోంది. ఈ వారం ఓటీటీల్లో రిలీజయ్యే సినిమాల విషయానికొస్తే.. గ్రౌండ్ జీరో, డిటెక్టివ్ షెర్డిల్, ప్రిన్స్ అండ్ ఫ్యామిలీ లాంటి పరభాషా సినిమాలతో పాటు కేరళ క్రైమ్ ఫైల్స్ వెబ్ సిరీస్, ద గ్రేట్ ఇండియన్ కపిల్ కామెడీ షో ఈ వీకెండ్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. ప్రస్తుతానికైతే స్ట్రెయిట్ తెలుగు మూవీస్ ఏం లేవు.. వారాంతంలో సడన్ సర్‌ప్రైజులు ఉండొచ్చు.

# 38 ఏళ్లు తేడా.. ఓకేనా మృణాల్?



తాజాగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో అదే తరహా వ్యాఖ్యలు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. యంగ్ హీరోయిన్స్, అప్‌కమింగ్ హీరోయిన్స్ సీనియర్ హీరోలతో నటించేందుకు ఒకింత వెనకడుగు వేస్తున్నారు. స్టార్ హీరోలు అయితే, కథ డిమాండ్ చేస్తే, భారీ పారితోషికం డిమాండ్ చేస్తే తప్ప సీనియర్ హీరోల సినిమాల్లో యంగ్ హీరోయిన్స్ నటించేందుకు ఆసక్తి చూపించడం లేదు. ఇటీవల ఒక తెలుగు స్టార్ హీరోల సినిమాలో ఒక హీరోయిన్ నటించేందుకు గాను ముందు నో చెప్పిందని, కానీ భారీ పారితోషికం ఆఫర్ చేయడంతో ఓకే చెప్పిందనే పుకార్లు షికార్లు చేశాయి. కానీ కొందరు హీరోయిన్స్ మాత్రం ఎంత స్టార్‌డం ఉన్నా కొందరు సీనియర్ హీరోలతో నటించాలని కోరుకుంటూ ఉంటారు. తమ అభిమాన హీరోలు వారు అని, వారితో ఒక్క సినిమా చేసే అవకాశం వచ్చినా చాలని అంటూ ఉంటారు. %ూశ్రీంశీ =ఋు% - బాలయ్య ఎదుట.. '%చీ=% సీఎం' అంటూ.. తాజాగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో అదే తరహా వ్యాఖ్యలు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ తనకు చిన్నప్పటి నుంచి కమల్ సర్ అంటే చాలా అభిమానం, ఆయన సినిమాలు చాలా చూశాను, చాలా కాలం నుంచి ఆయనతో నటించాలని ఉంది. ఆయన సినిమాలో చిన్న పాత్ర లభించినా చాలు అన్నట్లుగా మృణాల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ మధ్య కాలంలో సీనియర్ హీరోలు వయసుతో సంబంధం లేకుండా హీరోయిన్స్‌తో రొమాన్స్ చేస్తున్నారు. ఇటీవల కమల్ హాసన్ థగ్ లైఫ్ లో చేసిన రొమాన్స్ వివాదాస్పదం అయింది. మీ వయసులో కనీసం సగం కూడా లేని అమ్మాయితో ఇలా రొమాన్స్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ కొందరు ప్రశ్నించారు. - బాత్రూమ్ వీడియో పెడితే.. ఇంత రాద్ధాంతం అవసరమా? ఇదే తరహా ప్రశ్న బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్‌కి సైతం ఎదురు అయింది. కూతురు వయసు ఉన్న అమ్మాయిని మీ సినిమాలో హీరోయిన్‌గా ఎలా నటింపజేస్తారు అంటూ ప్రశ్నించిన వారు చాలా మంది ఉన్నారు. దాని ఆయన స్పందించారు కూడా.. ఏఐ టెక్నాలజీతో తన వయసు తగ్గించారు అన్నట్లుగా చమత్కరించాడు. మొత్తానికి సీనియర్ హీరోలకు హీరోయిన్స్ పెద్ద సమస్యగా ఉన్న సమయంలో మృణాల్ ఠాకూర్ అలా మాట్లాడటం చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం కమల్ ఒక భారీ యాక్షన్ సినిమాకు రెడీ అవుతున్నాడు. ఆ సినిమాలో మృణాల్ ఠాకూర్ ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయని, సీనియర్ హీరోలకు హీరోయిన్స్ లోటు ఉన్న సమయంలో మృణాల్ వంటి స్టార్ హీరోయిన్స్ ఇచ్చిన ఆఫర్‌ను ఏ దర్శకుడు వదిలి పెట్టడు. - చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ.. సమస్యలు క్లియర్ అవుతాయా? మృణాల్ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా కమల్ హాసన్ మీ కంటే 38 ఏళ్లు పెద్ద వాడు అనే విషయం మీకు తెలుసు... వయసు తేడా అంతగా ఉందని మీకు తెలిసి కూడా ఆయనతో వర్క్ చేయాలని అనుకుంటున్నారా అంటూ కొందరు నెటిజన్స్ మృణాల్ ఠాకూర్‌ను ప్రశ్నిస్తున్నారు. మృణాల్ అన్ని విషయాలు తెలిసే కమల్ తో నటించాలని కోరుకుంటూ ఉంటుందని, అభిమానం అనేది వయసును చూడదని, ఆమెకు కమల్ పై ఉన్న అభిమానంతో ఒక్క సీన్‌లో నటించినా చాలు అని వెయిట్ చేస్తుందని, అంతకు మించి వయసు తేడా ఉన్న వారు కూడా జోడీగా నటించిన సందర్భాలు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో చాలా ఉన్నాయి.

# పెర్ ఫార్మెన్స్ కి కేరాఫ్ గా మారిన బ్యూటీ



ఏనికైనా అదృష్టం ఉండాలి. నేను ఎప్పుడో పెట్టి పుట్టినట్లున్నా లేకుంటే పెర్ఫామెన్స్ కి స్కోప్ ఉన్న ప్రతి అవకాశం మా తలుపు తట్టడం ఏంటి అని వావ్ ఫ్యాక్టర్ ఫీల్ అవుతున్నారు మన మహానటి. ఇంతకీ ఇప్పుడు ఏమైంది? మహానటి నట విశ్వరూపం ఎలా ఉంటుందో మనకు పరిచయమే. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యం. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యం. కానీ వాళ్లకు త్వరలో రిలీజ్ అయ్యే అక్క సీరిస్ ఇంట్రడ్యూస్ చేస్తుందని అంటున్నారు కీర్తి సురేష్. అక్క వెబ్ సిరీస్ మీద ఆమెకున్న హోప్స్ అలాంటివి. ఇందులో లేడీ గ్యాంగ్ స్టర్ గా అనిపించబోతున్నారన్నది టాక్. ఇప్పటిదాకా చూసిన కీర్తి వేరు ఈ సిరీస్ తర్వాత నా మీద జనం ఏర్పరుచుకునే ఒపీనియన్ వేరు అంటున్నారు. అంత చాలెంజింగ్ గా ఉంటుంది ఈ క్యారెక్టర్. బాడీ లాంగ్వేజ్ కూడా స్పెషల్ గా ట్రై చేశానని చెబుతున్నారు కీర్తి. డిజైన్ చేసిన క్యారెక్టర్ చాలెంజింగ్ గా ఉన్న ప్రతిసారి మేకర్స్ కి ఫస్ట్ ఛాయిస్ గా నేను మాత్రమే గుర్తుకు రావడం నా అదృష్టం. వాళ్ళ నమ్మకాన్ని నిలబెడితే నెక్స్ట్ ఇంకో పదిమంది కొత్త తరహా కథలతో అప్రోచ్ అవుతారనే బాధ్యత ఫీల్ అవుతూ ఉంటానంటారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా లు చేస్తున్నారు మహానటి. భవిష్యత్తులోనూ ఏ ఒక్క భాషకో మీడియం కో పరిమితం కాదనుకుంటున్నది ఈ భామ ఇస్తున్న స్టేట్మెంట్. ఒకప్పుడు అమాయకంగా కనిపించే కీర్తి ఎంత మెచ్యూర్ గా మారిపోయారని నోరెళ్లబడుతున్నారు. ఈ మాటలన్నీ వింటున్న అమ్మడి ఫ్యాన్స్

## పక్కింటి అమ్మాయిలా భగత్ సింగ్ ప్రేయసి ఇక ఇందులో శ్రీ లీల హీరోయిన్‌గా నటిస్తోంది.



ఆమె క్యారెక్టర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పక్కింటి అమ్మాయి తరహాలో ఆకట్టుకుంటుందని సమాచారం. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జోరుగా జరుగుతోంది. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె క్యారెక్టర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పక్కింటి అమ్మాయి తరహాలో ఆకట్టుకుంటుందని సమాచారం. అయితే జూన్ 14న శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఆ పోస్టర్‌లో ఆమె ఆరెంజ్ చుడిదార్ డ్రెస్‌లో, చేతిలో కాఫీ కప్ పట్టుకుని రిలాక్స్ అవుతున్న స్టైల్‌లో కనిపించింది. ఈ లుక్ ఫ్యాన్స్‌ను చాలా ఆకట్టుకుంది. అలాగే ఈ పోస్టర్‌తో శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుష్ అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉంటుందా అన్న ఆసక్తి పెరిగింది. - బాలయ్య ఎదుట.. సీఎం' అంటూ.. పవన్ కళ్యాణ్‌తో ఆమె కెమిస్ట్రీ థియేటర్స్‌లో ఎలా ఉంటుంది అనే విషయంపై అందరూ ఎదురుచూస్తున్నారు. ఇక డీఎస్పీ సంగీతం, హరీష్ శంకర్ టేకింగ్ సినిమాకు బలాన్ని ఇస్తాయని టాక్. శ్రీలీల సెట్స్‌పై చాలా చురుకుగా ఉంటుందని టీం చెబుతోంది. టీం అందరితో కలిసిమెలిసి ఉంటూ, ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తుందని మెచ్చుకుంటున్నారు. ఆమె పనితనంతో దర్శకుడు, నిర్మాతల ప్రశంసలు పొందిందట. ఈ బర్త్‌డే సందర్భంగా శ్రీలీలకు టీమ్ ఈ విధంగా శుభాకాంక్షలు తెలిపింది. ఇక ఈమధ్య కాలంలో కాస్త స్లో అయినప్పటికీ ఈ సినిమా శ్రీలీల కెరీర్‌కి ఒక మంచి అవకాశమని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఆమెపై ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమా విజయవంతం అయితే, శ్రీలీలకి ఫాలోయింగ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. సినిమా రిలీజైన తర్వాత ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో చూడాలి. మరోవైపు శ్రీలీల రవితేజ మాస్ జాతర సినిమాతో పాటు అఖిల్ తో లెనిన్ అనే సినిమాతో బిజీగా ఉంది. తమిళంలో కూడా రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక బాలీవుడ్ లో కూడా అవకాశాలు పెరిగే విధంగా అడుగులు వేస్తోంది. ఆశికి 3లో కార్తిక్ ఆర్యన్ కు జోడిగా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక అమ్మడికి రానున్న రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620